RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324    9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 10 సంచిక : 249 మంగళవారం 08 - 04 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయున వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## విద్యార్థులపై కేసులను
# వెంటనే ఉపసంహరించండి



- ★ పోలీసు అధికారులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశం
- ★ ఇటీవల 400 ఎకరాలను తెలంగాణ ప్రభుత్వం వేలం వేయడాన్ని నిరసిస్తూ విద్యార్థులు ఆందోళన
- ★ జ్యుడిషియల్ రిమాండ్ లో ఉన్న ఇద్దరు విద్యార్థులకు సంబంధించి కేసుల ఉపసంహరణకు వెంటనే చర్యలు

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో టీచర్స్ అసోసియేషన్, సివిల్ సొసైటీ గ్రూప్స్ తో సబ్ కమిటీ సభ్యులైన మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి చర్చల తదుపరి డిప్యూటీ సీఎం ఆదేశాలు జారీ చేశారు. జ్యూడిషియల్ రిమాండ్ లో ఉన్న ఇద్దరు విద్యార్థులకు సంబంధించి కేసుల ఉపసంహరణకు వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. కేసుల ఉపసంహరణ క్రమంలో ఎటువంటి న్యాయపరమైన సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీస్ అధికారులకు తగు సూచనలు చేయవలసిందిగా న్యాయశాఖ అధికారులను ఆదేశించారు. ఇటీవల హైదరాబాద్ - మిగతా 2 లో

## భూములు అమ్మకపోతే
# రాష్ట్రాన్ని నడపడం కష్టమన్న పరిస్థితికి



- బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ సమావేశం
- రజతోత్సవ కార్యక్రమాలు, వరంగల్ సభపై సుదీర్ఘ చర్చ
- ఉమ్మడి మహబూబ్ నగర్, ఖమ్మం, నల్గొండ జిల్లాల నేతలతో మంతనాలు
- పార్టీ పరంగా బస్సులు ఏర్పాటు

కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలకు రాష్ట్రంపై, ప్రజలపై ప్రేమ లేదని వారికి ఉన్నదంతా అధికారం, పదవుల కోసం తాపత్రయం తప్ప ఇంకోటి కాదని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. రాష్ట్రానికి మంచి చేయాలని చేయాలని వారికి ఎందుకు ఉంటుందని ప్రశ్నించారు. ఎర్రవల్లిలోని నివాసంలో ఉమ్మడి మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం జిల్లా పార్టీ నేతలతో ఆయన సమావేశమయ్యారు. రజతోత్సవ కార్యక్రమాలు, వరంగల్ సభ విషయమై కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. రజతోత్సవ కార్యక్రమాలు, వరంగల్ బహిరంగ సభను విజయవంతం చేయాలని అన్ని నియోజకవర్గాల నుంచి వచ్చే నేతలు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానుల కోసం సరిపడా ఏర్పాటు చేయాలని సూచించారు. పార్టీ పరంగా బస్సులు ఏర్పాటు చేయనున్నట్లు కేసీఆర్ తెలిపారు. వార్షికోత్సవం తర్వాత సభ్యత్వ నమోదు, సంస్థాగత కమిటీలు, తదితర అంశాలపై దృష్టి సారించనున్నట్లు చెప్పారు. సుదీర్ఘకాలం - మిగతా 2 లో

## 26 మంది
# నక్సలైట్లు లొంగుబాటు



- ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులకు మరో గట్టి దెబ్బ
- దంతేవాడలో ఆయుధాలు విడిచిపెట్టి జనజీవన స్రవంతిలో కలిసిన నక్సలైట్లు
- జనజీవన స్రవంతిలో కలిసిన నక్సలైట్ల 953కు పెరిగింది
- వీరిలో 224 మందిపై రివార్డు
- వచ్చే ఏడాది మార్చిలోగా దేశంలో మావోయిస్టులను పూర్తిగా ఏరివేస్తామని కేంద్ర హెూం శాఖ అమిత్‌షా

తాజా లొంగుబాటులతో 2022 జూన్ నుంచి ఇంతవరకూ దంతేవాడలో ఆయుధాలు విడిచిపెట్టి జనజీవన స్రవంతిలో కలిసిన నక్సలైట్ల సంఖ్య 953కు పెరిగింది. వీరిలో 224 మందిపై రివార్డు ఉంది. ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులకు మరో గట్టి దెబ్బ తగిలింది. వచ్చే ఏడాది మార్చిలోగా దేశంలో మావోయిస్టులను పూర్తిగా ఏరివేస్తామని కేంద్ర హెూం శాఖ అమిత్‌షా పదేపదే చేస్తున్న హెచ్చరికలు, రాష్ట్ర ప్రభుత్వ పునరావాసాల చర్యలతో దంతేవాడలో 26 మంది మావోయిస్టులు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో రివార్డులు ప్రకటించిన పలువురు మావోయిస్టులు కూడా ఉన్నారు. కొద్ది నెలలుగా భద్రతా బలగాలకు, నక్సల్స్‌కు మధ్య పలు ఎన్‌కౌంటర్లు చోటుచేసుకున్నాయి. అయితే క్రమంగా నక్సల్స్‌లో మార్పు కనిపిస్తోంది. లొంగిపోవడానికి ఐచ్ఛికంగా ముందుకు వస్తున్నారు. తాజాగా 26 మంది నక్సలైట్లు లొంగిపోవడంపై దంతేవాడ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ గౌరవ్ రాయ్ మాట్లాడుతూ, పోలీస్ సీనియర్ అధికారులు, సీఆర్‌పీఎఫ్ అధికారుల ముందు వీరంతా లొంగిపోయినట్టు చెప్పారు. అడవుల్లో ఎదుర్కొంటున్న ఇబ్బందులు, అంతర్గత విభేదాలు, మావోయిస్టు సిద్ధాంతాలపై భ్రమలు తొలగిపోవడం వంటివి ఇందుకు కారణాలుగా - మిగతా 2 లో

## రూ.2243 కోట్ల విరాళాలతో బీజేపీ పార్టీ తొలి స్థానం




2లో

- 2023-2024లో కమలదళానికి
- రూ.2243 కోట్ల విరాళాలు
- రూ.281.48 కోట్లతో రెండో స్థానంలో కాంగ్రెస్
- కాంగ్రెస్ విరాళాలు 252.18 శాతం జంప్

## రోడ్డు ప్రమాదంలో హంద్రీనీవా
# స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మృతి



2లో

- ఎదురెదురుగా వస్తున్న రెండు కార్లు ఢీ
- పీలేరు నుంచి రాయచోటిలోని కలెక్టరేట్‌లో గ్రీవెన్స్‌కు వెళ్తుండగా ప్రమాదం
- విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ మంత్రులు దిగ్భ్రాంతి

## త్వరలోనే ప్రజల డిజిటల్
# హెల్త్ రికార్డులు

- వైద్యం, ఆరోగ్యంపై ముఖ్యమంత్రి చంద్రబాబు పవర్ పాయింట్ ప్రజంటేషన్
- చాలా వ్యాధుల నివారణకు నియంత్రిత ఆహారపు అలవాట్లు పాటించాల్సిందేనన్న సీఎం
- ప్రతి నియోజకవర్గంలోనూ 100 నుంచి 300 పడకల ఆసుపత్రులు ఏర్పాటు చేయాలని ప్రణాళిక
- కుప్పంలో డిజిటల్ హెల్త్ నర్వ్ సెంటర్‌ను ఏర్పాటు



వైద్యం, ఆరోగ్యంపై సీఎం చంద్రబాబు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. రాష్ట్రంలో పెరిగిన వైద్య ఖర్చులు, వివిధ వ్యాధులపై ఆయన వివరించారు. అమరావతిలో గ్లోబల్ మెడిసిటీని ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు చెప్పారు. ప్రతి నియోజకవర్గంలోనూ 100 నుంచి 300 పడకల ఆసుపత్రులు ఏర్పాటు చేయాలని ప్రణాళిక చేస్తున్నట్లు చెప్పారు. కుప్పంలో డిజిటల్ హెల్త్ నర్వ్ సెంటర్‌ను ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. చాలా ఆసుపత్రుల నుంచే వ్యాధులు ఇతర రోగులకు వ్యాపిస్తున్నాయని చంద్రబాబు పేర్కొన్నారు. దీనికి చెక్ పెట్టేలా ఓ వినూత్న కార్యక్రమం చేపట్టాలని ప్రభుత్వం యోచిస్తోందన్నారు. గుండె జబ్బులు, డయాబెటిస్, హైపర్ టెన్షన్, శ్వాసకోశ వ్యాధులు కొన్నిచోట్ల విస్తృతంగా పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పురుషుల కంటే మహిళల్లో హైపర్? టెన్షన్ కనిపిస్తోందని వెల్లడించారు. ఆహారపు అలవాట్ల వల్ల డయాబెటిస్ కొన్ని జిల్లాల్లో ఎక్కువ ఉందని సీఎం వివరించారు. "చాలా వ్యాధుల నివారణ కోసం నియంత్రిత ఆహారపు అలవాట్లు పాటించాల్సిందే. నలుగురు సభ్యులు కలిగిన సాధారణ కుటుంబం రోజుకు 4 గ్రాముల ఉప్పు చొప్పున నెలకు 600 గ్రాములనే వాడాలి. వంటనూనె కూడా రోజుకు 15 గ్రాములు - మిగతా 2 లో

మొదటిపేజీ తరువాయి

## 26 మంది నక్సలైట్లు లొంగుబాటు



వారు చెప్పినట్టు తెలిపారు. లొంగిపోయిన వారంతా జన్మిలీషియా, రివల్యూషనరీ పార్టీ కమిటీ (ఆర్‌సీసీ), మావోయిస్ట్ జనతన సర్కార్ విభాగాలు, దండకారణ్య ఆదివాసి కిసాన్ మజ్దూర్ సంఘటన్ (డీఏకేఎంఎస్), చేతనా నాట్యమండలి (సీఎన్ఎం)కి చెందిన వారని వివరించారు. లొంగిపోయిన మావోయిస్టులలో రాజేష్ కశ్యప్‌పై రూ.3 లక్షలు, కోసా మాద్విపై రూ.1, ఛోటు కుంజంపై రూ.50 వేలు రివార్డు ఉందని అధికారులు తెలిపారు.కాగా, తాజా లొంగుబాటులతో 2022 జూన్ నుంచి ఇంతవరకూ దంతేవాడలో ఆయుధాలు విడిచిపెట్టి జనజీవన స్రవంతిలో కలిసిన నక్సలైట్ల సంఖ్య 953కు పెరిగింది. వీరిలో 224 మందిపై రివార్డు ఉంది. ఒక్క 2024లోనే బస్తర్ ప్రాంతం నుంచి 792 మంది నక్సలైట్లు లొంగిపోయారు. బస్తర్‌లో దంతేవాడతో సహా ఏడు జిల్లాలు ఉన్నాయి.

## హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించండి



సెంట్రల్ యూనివర్సిటీలోని 400 ఎకరాలను తెలంగాణ ప్రభుత్వం వేలం వేయడాన్ని నిరసిస్తూ విద్యార్థులు ఆందోళనలకు దిగిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై సూప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది.కంచె గచ్చిబౌలి స్థలాల్లో ఎలాంటి పనులు చేయొద్దని ప్రభుత్వాన్ని హెచ్చరించింది. కంచె గచ్చిబౌలి సమస్యపై తెలంగాణ ప్రభుత్వం.. డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు మంత్రులతో కమిటీ వేసింది.

## వంట గ్యాస్ ధరల పెంపు



దేశవ్యాప్తంగా వంట గ్యాస్ సిలిండర్ ధరలను పెంచుతూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. గృహావసరాలకు వినియోగించే 14 కిలోల గ్యాస్ సిలిండర్ ధరను భారీగా పెంచింది. ఒక్కో సిలిండర్‌పై 50 రూపాయలు పెంచుతున్నట్లు కేంద్రమంత్రి హర్దీప్‌సింగ్ వెల్లడించారు. పెరిగిన ధరలు ఉజ్వల పథకం, సాధారణ వినియోగదారులకు వర్తింపజేస్తున్నట్లు వివరించారు. తాజా పెంపుతో సాధారణ వినియోగదారులు, ఉజ్వల పథకం లబ్ధిదారులు ఒక్కో సిలిండర్‌పై అదనంగా 50 రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది. ఈ పెంపు తర్వాత ఉజ్వల్ పథకం కింద ఇచ్చే వంటగ్యాస్ సిలిండర్ ధర 500 రూపాయల నుంచి 550 రూపాయలకు చేరనుందని తెలిపారు. సాధారణ సిలిండర్ ధర 803 రూపాయల నుంచి 853 రూపాయలకు పెరగనుందని చెప్పారు. భారత్‌లో వంటగ్యాస్ ధరలు కూడా మధ్యస్థంగానే ఉన్నట్లు కేంద్ర మంత్రి వెల్లడించారు."పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ డ్యూటీ రూ.2 పెరుగుతున్నాయని నోటిఫికేషన్ చూసి ఉంటారు. దీనిపై ఇది వరకు మేము స్పష్టం చేశాం. ఈ పెంపు వినియోగదారునికి వర్తించదు. వారిపై ఎలాంటి ప్రభావం ఉండదు. అయితే, ఎల్‌పిజి సిలిండర్ ధర 50 పెరుగుతుంది. ఉజ్వల పథకం లబ్ధిదారులకు 500 రూపాయలు నుంచి 550 వరకు పెరుగుతుంది. ఇతరులకు 803 రూపాయలు నుంచి 853 వరకు పెరుగుతుంది. ఇది ముందుకు సాగుతున్న కొద్దీ 2, 3 వారాలకు ఒకసారి సమీక్షిస్తాము.

**హర్దీప్ సింగ్, కేంద్రమంత్రి**

కాగా, గత వారంలో హోటళ్లు, రెస్టారంట్లు సహా వాణిజ్య అవసరాల కోసం వినియోగించే వాణిజ్య సిలిండర్ గ్యాస్ ధరను రూ.41 మేర తగ్గించింది. అయితే, రాష్ట్రాలను బట్టి ఈ తగ్గింపులో మార్పు ఉంటుంది. మరోవైపు అంతకుముందు సోమవారం మధ్యాహ్నం పెట్రోల్, డీజిల్‌పై రూ.2 చొప్పున ఎక్సైజ్ డ్యూటీని కేంద్రం పెంచింది. ఈ పెంపుతో వినియోగదారులపై ప్రభావం పడబోదని స్పష్టం చేసింది. ఈ భారాన్ని చమురు మార్కెటింగ్ కంపెనీలే భరిస్తాయని వివరించింది. పెరిగిన ధరలు ఏప్రిల్ 8 నుంచి అమలులోకి వస్తాయని కేంద్రం నోటిఫికేషన్‌లో తెలిపింది.

## తగ్గుతున్న జనాభా గ్రోత్‌రేట్

దేశంలో జనాభా వృద్ధిరేటు క్రమంగా తగ్గిపోతోంది. వృద్ధుల సంఖ్య పెరిగిపోతోంది. కేంద్ర గణాంకాల శాఖ తాజాగా విడుదల చేసిన ఉమెన్ అండ్ మెన్ ఇన్ ఇండియా 2024 నివేదిక ఈ విషయాలను స్పష్టం చేసింది. జనాభా పెరుగుదల వార్షిక సగటు వృద్ధిరేటు కొన్నేళ్లుగా తగ్గుతున్నట్లు తెలిపింది. 1971లో గరిష్ఠంగా 2.2%గా నమోదైన ఈ సగటు 2036 నాటికల్లా 0.58%కు పడిపోనుందని పేర్కొంది.

**కుంచించుకుపోనున్న పిరమిడ్ అడుగు భాగం**

దీనివల్ల దేశంలో వయోవృద్ధుల (60 ఏళ్లు పైబడినవారు) జనాభా బాగా పెరగనుంది. ఫలితంగా- ఆధారపడేవారి నిష్పత్తి మారనుంది. ఇప్పటివరకూ పెద్దలపై యువకులు ఆధారపడుతుండగా, ఇకమీదట పిన్నలపై పెద్దలు ఆధారపడే పరిస్థితులు పెరుగుతాయి. చారిత్రకంగా చూస్తే దేశ జనాభా పిరమిడ్ కింది భాగంలో విస్తృతంగా ఉండేది. అంటే పిల్లలు/యువత జనాభా ఎక్కువుండేది. కానీ 2026, 2036 జనాభా అంచనాల ప్రకారం పిరమిడ్ అడుగు భాగం కుంచించుకుపోనుంది. వర్కింగ్ ఏజ్ గ్రూప్ జనాభా పెరగనుంది. యువ జనాభా తగ్గుముఖం పట్టి వయోధికులపై సామాజిక, ఆర్థిక బాధ్యతలు పెరగనున్నాయి.

**పెరగనున్న మహిళా జనాభా**

2011 జనాభా లెక్కల ప్రకారం మొత్తం దేశ జనాభాలో మహిళలు 48.5% మేర ఉన్నారు. 2036 నాటికి ఇది పాక్షికంగా పెరిగి 48.8%కి చేరుకోనుంది. ఇదే సమయంలో పురుషుల జనాభా 51.5% నుంచి 51.2%కి తగ్గనుంది. కొన్ని దశాబ్దాలుగా మహిళల జనాభా గ్రామీణ, పట్టణ ప్రాంతాలు రెండింటిలోనూ పెరిగింది.

**ప్రతి వెయ్యి మంది పురుషులకు 943 మంది మహిళలు**

1951లో 14.67 కోట్ల మేర ఉన్న గ్రామీణ ప్రాంత మహిళల సంఖ్య, 2036 నాటికి 45.67 కోట్లకు పెరగనున్నట్లు అంచనా. ఇదే సమయంలో పట్టణ ప్రాంత మహిళల జనాభా 2.89 కోట్ల నుంచి 28.59 కోట్లకు చేరనుంది. లింగ నిష్పత్తిలో సానుకూల పురోగతి కనిపిస్తోంది. 2011లో ప్రతి వెయ్యి మంది పురుషులకు 943 మంది మహిళలు ఉండగా, 2036 నాటికి ఆ సంఖ్య 952కు చేరనున్నట్లు అంచనా.

# ప్రజల డిజిటల్ హెల్త్ రికార్డులు

మొదటిపేజీ తరువాయి



చొప్పున నెలకు 2 లీటర్ల మాత్రమే వినియోగించాలి. రోజుకు 25 గ్రాముల చొప్పున చక్కెర కూడా నెలకు 3 కేజీల వాడితే సరిపోతుంది. ఇది సమతుల్యమైన డైట్?గా గుర్తించి నియంత్రణ చేస్తే ఆరోగ్యంగా ఉండొచ్చని అధ్యయనాలు చెబుతున్నాయి. వివిధ దేశాల్లో విజయవంతమైన అధ్యయనాలు ఇవి.""ఉప్పు, వంటనూనె, చక్కెర తగ్గిస్తే చాలా వరకూ అనారోగ్య సమస్యలు దరి చేరే అవకాశం ఉండదు. కనీసం ఒక్క అరగంట పాటు తేలిక పాటి వ్యాయామం చేయాలని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా. ప్రాణాయామం చేయాలని కూడా పిలుపు ఇస్తున్నా. ప్రపంచం అంతా ఇప్పుడు ప్రాణాయామాన్ని ప్రాక్టీస్ చేస్తోంది. ఇటీవలే న్యూట్రిఫుల్ అనే యాప్ తయారు చేశాం. దానికి స్కోచ్ అవార్డు కూడా వచ్చింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్?తో కూడిన యాప్ ఇది. ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు డబ్బులు ఏమి ఖర్చు చేయాల్సిన అవసరం లేదు. ఈ యాప్?ను ఇప్పటి వరకూ 4 లక్షల మంది డౌన్?లోడ్ చేసుకుని వినియోగిస్తున్నారు' అని చంద్రబాబు వెల్లడించారు."ఆహారం ఔషధం, వంటగదే ఔషధశాల అనే సూత్రాన్ని నేను బలంగా నమ్ముతాను. అప్పుడే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు. తద్వారా ప్రభుత్వాలు హెల్త్?పై చేసే వ్యయం తగ్గుతుంది. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందన్నది వాస్తవం. త్వరలోనే ఏపీ వ్యాప్తంగా ప్రజల డిజిటల్ హెల్త్ రికార్డులు రూపొందిస్తాం. ప్రస్తుతం పైలట్?గా కుప్పంలో డిజిటల్ హెల్త్ నర్వ్ సెంటర్?ను ఏర్పాటు చేశాం. త్వరలో చిత్తూరు జిల్లాలో చేయబోతున్నాం. ఆ తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా డిజిటల్ హెల్త్ రికార్డులు తయారు చేస్తాం. అదేవిధంగా త్వరలో పిల్లల హెల్త్ రికార్డులను కూడా డిజిటల్ లాకర్?లో పెడతాం."ఏపీలో అందరికీ ఆభా ఐడీ కార్డులు జారీ చేస్తామని చంద్రబాబు వెల్లడించారు. రియల్ టైంలోనే ప్రజల ఆరోగ్యం పర్యవేక్షించాలని భావిస్తున్నామని చెప్పారు. అత్యవసర పరిస్థితుల్లో మొబైల్ వ్యాన్ ఇళ్ల వద్దకే వెళ్లి వైద్య పరీక్షలు చేస్తుందని తెలిపారు. మొత్తం 27 పరీక్షలు దీని ద్వారా నిర్వహించేందుకు ఇప్పటికే కార్యాచరణ చేశామన్నారు. ఈ వ్యవస్థల రూపకల్పనకు టాటా సంస్థతో పాటు, బిల్?గేట్స్ ఫౌండేషన్, ఏపీ మెడ్?టెక్ పార్క్ సహకరిస్తాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.'ప్రతి నియోజకవర్గంలో 100 పడకలతో మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్?ను పీపీపీ విధానంలో ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. అవసరమైతే వయబిలిటి గ్యాప్ ఫండింగ్ కూడా ఇస్తాం. రాష్ట్రంలో ప్రభావితం చేస్తున్న 10 ఆరోగ్య సమస్యలపై ప్రత్యేక అధికారులను నియమిస్తాం. ఇప్పటికే క్యాన్సర్?కు డాక్టర్ నోరి దత్తాత్రేయుడును నియమించాం. వెల్తీ, హెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్? తమ ప్రభుత్వ లక్ష్యం. అమరావతిలో మెగా గ్లోబల్ మెడిసిటీ ప్రాజెక్టు చేపట్టాలని భావిస్తున్నాం. కేంద్రం దేశ వ్యాప్తంగా 25 గ్లోబల్ మెడిసిటీలను పీపీపీ విధానంలో చేపట్టాలని నిర్ణయించింది. మొత్తం 100 ఎకరాల్లో దీనిని నిర్మిస్తాం' అని చంద్రబాబు అన్నారు.మరోవైపు ఏపీ ఆర్థిక అభివృద్ధి అంచనాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజెంటేషన్ ఇచ్చారు. వృద్ధి రేటు సాధనలో కృషి చేసిన పీయూష్ కుమార్ సహా ప్రణాళికా విభాగం అధికారులను సీఎం అభినందించారు. వారికి అరకు కాఫీ ఇచ్చి సత్కరించారు. 2025- 2026 ఆర్థిక సంవత్సరంలో రూ.3,11,004 లక్షల తలసరి ఆదాయం పెరుగుతుందని అంచనా వేశారు. వ్యవసాయం 16.47 శాతం,పరిశ్రమలు 17.32, సేవల రంగం 16 శాతం మేర పెరగనున్నట్లు చెప్పారు. మొత్తంగా రూ.18.35 లక్షల కోట్ల జీఎస్డీపీ నమోదవుతుందని సీఎం అంచనా వేశారు.

# హంద్రీనీవా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మృతి

మొదటిపేజీ తరువాయి



అన్నమయ్య జిల్లా సంబేపల్లి మండలం యర్రగుంట్ల వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ఎదురెదురుగా రెండు కార్లు ఢీ కొనడంతో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో హంద్రీనీవా కెనాల్ (హెచ్ఎన్ఎస్) పీలేరు యూనిట్-2 స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమ (50) మృతి చెందారు. మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి.క్షతగాత్రులను రాయచోటి ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఆస్పత్రిలో బాధితులను జిల్లా కలెక్టర్ శ్రీధర్ పరామర్శించారు. మృతి చెందిన డిప్యూటీ కలెక్టర్ రమ అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ గ్రీవెన్స్‌కు కోఆర్డినేటర్‌గా పని చేస్తున్నారు. ఆమె స్వస్థలం అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం. పీలేరు నుంచి రాయచోటిలోని కలెక్టరేట్ గ్రీవెన్స్ కార్యక్రమానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది.చంద్రబాబు సంతాపం: హంద్రీనీవా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుగాలి రమ మృతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు సంతాపం వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో భాగంగా పీలేరు నుంచి రాయచోటి కలెక్టర్ గ్రీవెన్స్ సెల్‌కు హాజరయ్యేందుకు వెళ్తుండగా సంబేపల్లె మండలం యర్రగుంట్ల దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో రమ తీవ్రంగా గాయపడ్డారు. రాయచోటి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. రమ మృతి దురదృష్టకరమని కుటుంబసభ్యులకు ముఖ్యమంత్రి సానుభూతి తెలిపి ధైర్యంగా ఉండాలన్నారు. ప్రమాదంలో గాయపడిన మరో నలుగురికి అత్యవసర వైద్య చికిత్సలు అందించాలని అధికారులను ఆదేశించారు.మంత్రులు దిగ్భ్రాంతి: స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమాదేవి మృతి చెందడం బాధాకరమని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్, మంత్రి మండిపల్లి రాంప్రసాద్?లు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి ఆత్మకి శాంతి కలగాలని ప్రార్థిస్తూ, కన్నీటి నివాళి అర్పిస్తున్నామన్నారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆస్పత్రి యంత్రాంగాన్ని ఆదేశించారు. ప్రమాద ఘటనపై జిల్లా కలెక్టర్ శ్రీధర్‌తో ఫోన్‌లో మాట్లాడిన ఎమ్మెల్యే మండిపల్లి వారి పరిస్థితిపై ఆరా తీశారు. డిప్యూటీ కలెక్టర్ రమ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.రెండు కార్లు ఒకటినొకటి ఢీకొనడంతో నుజ్జు నుజ్జు అయ్యాయి. తీవ్రంగా గాయపడిన డిప్యూటీ కలెక్టర్ రమాదేవిని రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే లోపే మృతి చెందారు. ఒక కారులో ప్రయాణిస్తున్న వాళ్లు సీటుబెల్టు పెట్టుకున్నారు. ప్రమాదం జరగగానే ఎయిర్ బ్యాగ్స్ ఓపెన్ అయ్యాయి. దీంతో వారు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. డిప్యూటీ కలెక్టర్? ప్రయాణిస్తున్న కారు డ్రైవర్?కు గాయాలయ్యాయి. ప్రజలంతా ప్రయాణిస్తున్నప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

## భూములు అమ్మకపోతే రాష్ట్రాన్ని నడపడం కష్టమన్న పరిస్థితికి తీసుకొచ్చారు

మొదటిపేజీ తరువాయి



రాష్ట్రం కోసం ఉద్యమించిన బీఆర్ఎస్?కు తెలంగాణ ప్రయోజనాలు ముఖ్యమని, అందుకే అద్భుతంగా అభివృద్ధి చేసినట్లు వివరించారు. కాంగ్రెస్ హయాంలో రాష్ట్రం నష్టపోతోందని అన్నారు. ఇప్పుడు రాష్ట్రం నష్టపోతోందన్న ఆయన, జీఎస్టీ వృద్ధి రేటులో రాష్ట్రం చివరి స్థానంలో ఉందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చని వ్యాఖ్యానించారు.రాష్ట్ర ఆదాయం భారీగా పడిపోయిందని, ప్రభుత్వ అసమర్థ విధానాలే ఇందుకు కారణమని కేసీఆర్ ఆరోపించారు. భూములు అమ్మకపోతే రాష్ట్రాన్ని నడపడం కష్టమన్న పరిస్థితికి తీసుకొచ్చారని, కాంగ్రెస్ అధిష్టానానికి కూడా వారు ఇదే విషయాన్ని చెప్పినట్లు సమాచారం అని కేసీఆర్ నేతలతో అన్నట్లు తెలిసింది. ఉన్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సరిగ్గా అమలు చేయలేని ఈ ప్రభుత్వం కొత్తవాటిని ఎలా చేస్తుందని అన్నారు. గ్రామాల్లో విద్యుత్ కోతలు, నీటి కొరత ఉందని ఈ ఏడాది వర్షాలు బాగా పడ్డప్పటికీ కూడా ప్రభుత్వ వైఫల్యంతో కొరత ఏర్పడే పరిస్థితి వచ్చిందని అన్నారు.కాంగ్రెస్? ప్రభుత్వం వ్యతిరేకత పెరుగుతోంది : ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత రోజురోజుకూ పెరుగుతోందని కేసీఆర్? అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కూడా పూర్తిగా విఫలమైందని, ప్రజలకు కొత్తగా చేసింది ఏమీ లేదని వ్యాఖ్యానించారు. అమెరికా తీసుకుంటున్న నిర్ణయాలకు కేంద్రం ధీటుగా స్పందించాల్సిన అవసరం లేదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో బీజేపీకి అవకాశం లేదని అన్నారు.ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్యేలను గత బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ప్రజలు పోల్చుకుంటున్నారని కేసీఆర్ తెలిపారు. గతంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వ్యవహరించేవారు ఏ మేరకు అభివృద్ధి కార్యక్రమాలు చేశారు? ప్రస్తుత ఎమ్మెల్యేల వ్యవహార శైలి ఎలా ఉంది? ఏం చేస్తున్నారు? అన్న విషయమై ప్రజలు గమనిస్తున్నారని కేసీఆర్ అన్నారు.ఈ సమావేశంలో పాలేరు, షాద్ నగర్, వనపర్తి, నాగర్ కర్నూల్, తదితర నియోజకవర్గాలను ప్రస్తావించినట్లు తెలిసింది. కచ్చితంగా భవిష్యత్తు బీఆర్ఎస్ దేనని, మంచి చేసిన తమను ప్రజలు ఆదరిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. పార్టీ నేతలందరూ ప్రజల మధ్యే ఉంటూ కష్టపడాలని చూస్తుండగానే రెండేళ్ల కాలం గడిచిపోతుందని అన్నారు. పార్టీని వీడిన ఎమ్మెల్యేలను మళ్లీ తీసుకోవాలా.. వద్దా? అని కేసీఆర్ నేతల అభిప్రాయం అడిగారు. వెళ్లిన వారిని మళ్లీ వెనక్కు తీసుకోవద్దని నేతలు తెలిపారు. ఇవాళ్టితో జిల్లాల వారీగా సమావేశాలు పూర్తయ్యాయి.

# రూ.2243 కోట్ల విరాళాలతో బీజేపీ పార్టీ తొలి స్థానం




మొదటిపేజీ తరువాయి

విరాళాల విషయంలో బీజేపీ మరోసారి తొలి స్థానంలో నిలిచింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఆ పార్టీకి 8,358 విరాళాల నుంచి రూ.2,243 కోట్లకుపైగా సమకూరినట్లు అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ నివేదికను విడుదల చేసింది. దీని ప్రకారం అత్యధిక విరాళాలను పొందిన రెండో అతిపెద్ద పార్టీగా కాంగ్రెస్ నిలిచింది. దీనికి 1,994 విరాళాల ద్వారా రూ.281.48 కోట్లు వచ్చాయి. 2023-24 ఆర్థిక సంవత్సరంలో దేశంలోని జాతీయ పార్టీలకు మొత్తం 12,547 విరాళాల ద్వారా రూ.2,544.28 కోట్లు అందాయి. 2022-2023 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 2023-24లో జాతీయ పార్టీలకు విరాళాలు 199 శాతం మేర పెరిగాయి. 2023-24లో జాతీయ పార్టీలకు వచ్చిన మొత్తం విరాళాల్లో 88 శాతం ఒక్క బీజేపీ ఖాతాలోకే చేరాయి.

2022-23లో బీజేపీకి రూ.719.858 కోట్ల విరాళాలు రాగా, 2023-24లో ఆ పార్టీకి రూ.2,243.94 కోట్ల డొనేషన్లు వచ్చాయి. మొత్తంగా 211.72 శాతం పెరుగుదల నమోదైంది.

2022-23లో కాంగ్రెస్‌కు రూ.79.924 కోట్ల విరాళాలు రాగా, 2023-24లో రూ.281.48 కోట్ల డొనేషన్లు వచ్చాయి. దీంతో 252.18 శాతం పెరుగుదల నమోదైంది.

ఆమ్ ఆద్మీ పార్టీ, కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్), నేషనల్ పీపుల్స్ పార్టీ తమకు వచ్చే విరాళాలు బాగా తగ్గాయని ప్రకటించాయి.

2023-24లో ఆమ్ ఆద్మీ పార్టీ విరాళాలు 70.18 శాతం లేదా రూ. 26.038 కోట్లు,విరాళాలు 98.02 శాతం లేదా రూ. 7.331 కోట్లు మేర తగ్గిపోయాయి.

ఎన్నికల విరాళాల వివరాలతో 2024 సెప్టెంబర్ 30లోగా నివేదికలను సమర్పించాలని రాజకీయ పార్టీలకు కేంద్ర ఎన్నికల సంఘం నిర్దేశించింది. అయితే బీఎస్పీ, ఆప్ మాత్రమే సకాలంలో నివేదికలు సమర్పించాయి. బీజేపీ 42 రోజులు ఆలస్యంగా నివేదికను సమర్పించింది. సీపీఐ(ఎం), కాంగ్రెస్, ఎన్‌పీపీలు 43, 27, 23 రోజులు ఆలస్యంగా నివేదికలు ఈసీకి సమర్పించాయి.

రూ.20వేలకు మించిన రేంజులో ఒక్క విరాళం కూడా రాలేదని బీఎస్పీ మరోసారి ప్రకటించింది.

కార్పొరేట్, వ్యక్తిగత విరాళాల లెక్కలివీ

2023-24లో కార్పొరేట్/వ్యాపార రంగాల నుంచి జాతీయ పార్టీలకు మొత్తం 3,755 విరాళాలు అందాయి. వీటి మొత్తం విలువ రూ. 2,262.55 కోట్లు. ఇది మొత్తం విరాళాలలో 88.92 శాతానికి సమానం. ఇక 8,493 మంది వ్యక్తిగత దాతల నుంచి రూ. 270.872 కోట్లు పార్టీలకు అందాయి. ఇవి మొత్తం విరాళాలలో 10.64 శాతానికి సమానం.

కార్పొరేట్/వ్యాపార రంగాల నుంచి 3,478 విరాళాల ద్వారా బీజేపీకి రూ. 2,064.58 కోట్లు సమకూరాయి. 4,628 మంది వ్యక్తిగత దాతల నుంచి ఆ పార్టీకి రూ.169.126 కోట్లు అందాయి.

కార్పొరేట్/వ్యాపార రంగాల నుంచి 102 విరాళాల ద్వారా కాంగ్రెస్ పార్టీకి రూ.190.3263 కోట్లు సమకూరాయి. 1,882 మంది వ్యక్తిగత దాతల నుంచి ఆ పార్టీకి రూ. 90.899 కోట్లు అందాయి.

2023-24 ఆర్థిక సంవత్సరంలో ఇతర జాతీయ పార్టీల కంటే తొమ్మిది రెట్లు ఎక్కువగా బీజేపీకి కార్పొరేట్ విరాళాలు వచ్చాయి.

ప్రుడెంట్ ఎలక్టోరల్ ట్రస్ట్ ఏకంగా రూ.880 కోట్లు

2023-24లో బీజేపీ, కాంగ్రెస్‌లకు కలిపి ఏకంగా రూ. 880 కోట్ల విరాళం ఇచ్చింది ప్రుడెంట్ ఎలక్టోరల్ ట్రస్ట్. ఈ ట్రస్ట్ బీజేపీకి రూ.723.675 కోట్లు ఇవ్వగా, మొత్తం విరాళాల్లో 32.25 శాతం ఇవే.

ప్రుడెంట్ ఎలక్టోరల్ ట్రస్టు కాంగ్రెస్ పార్టీకి రూ.156.4025 కోట్ల విరాళం ఇచ్చింది. ఈ పార్టీ అందుకున్న మొత్తం విరాళాల్లో 55.56 శాతం(సగానికిపైగా) ఇవే.

2023-24లో ట్రయంఫ్ ఎలక్టోరల్ ట్రస్ట్ బీజేపీకి రూ.127.50 కోట్లను విరాళంగా ఇచ్చింది. జైభారత్ ఎలక్టోరల్ ట్రస్టు నుంచి బీజేపీకి రూ.5 కోట్ల విరాళం వచ్చింది.

డెరైవ్ ఇన్వెస్ట్‌మెంట్స్ బీజేపీకి రూ.50 కోట్లు, కాంగ్రెస్‌కు రూ.3.20 కోట్లను విరాళంగా ఇచ్చింది.

బీజేపీకి ఆక్మే సోలార్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ రూ.51 కోట్లు, భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ రూ.50 కోట్లు, రుంగ్టా సన్స్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.50 కోట్లు, దినేష్ చంద్ర ఆర్ అగర్వాల్ ఇన్‌ఫ్రాకాన్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.30 కోట్లు విరాళంగా ఇచ్చాయి.

# గ్రామాల్లో హోరెత్తుత్తున్న జై బాపు,జై భీమ్,జై సమ్మిదన్ నినాదాలు

మండలంలోని తుమ్మల చెరువు తండాల్లో జై బాపు, జై భీమ్ జై సమ్మిధాన్ ర్యాలీ

ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల రాంరెడ్డి హాజరై ప్రారంభించారు

ముఖ్య అతిథిగా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ వివిధ చోట్ల పాల్గొని ప్రసంగించారు

జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆదేశాలను పాటిస్తు ఊరురా ర్యాలీలు

దేశానికి స్వాతంత్య్రం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ

దున్నే వాడిదే భూమీ అని ....నాడు చాటిచెప్పిన పార్టీ

గరీభి హఠవో, బేటీ పఢవో నినదించిన పార్టీ

నాడు సబ్బండ వర్గాల ధ్యేయమే కాంగ్రెస్ పార్టీ ఆకాంక్ష

నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు

నాడు ఇందిరమ్మ పాలనలో భూమిలేని నిరుపేదలకు పట్టా భూములు, దున్నేవాడిదే భూమి అని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, దేశ అభివృద్ధి కోసం అనేక సంస్కరణ చేపట్టిన పార్టీ కాంగ్రెస్ పార్టీ

నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధిని జరపక, కుటుంబ పాలన సాగి దోచుకున్న ప్రభుత్వం కెసిఆర్ పాలనలో జరిగింది.



**మహబుబాబాద్ రూరల్ తెలంగాణ సేన ఎప్రిల్ :** జై బాబు జై భీమ్ జై సమ్మిధన్ కార్యక్రమాన్ని చిన్న గూడూరు మండలంలోని తుమ్మలచెరువు గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మారాబోయి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు రావుల రాంరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ రాజ్యంలో రెండు లక్షల వ్యవసాయ రైతు రుణ మాఫీలు, గృహ జ్యోతి, మహాలక్ష్మి, ఉచితంగా ఆరు కిలోల చొప్పున సన్న రకం బియ్యం పేదవర్గాలకు పంపిణీ. ఇందిరమ్మ ఇళ్లు రానున్న రోజుల్లో మన మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రారంభం కానున్నాయని కమలాకర్ అన్నారు. అంతేకాకుండా దేశ స్వతంత్రం నుండి నేటి వరకు జరుగుతున్న రాజకీయ పరిణామాలను దృష్టిలో పెట్టుకొని నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం పెద్దలైన నరేంద్ర మోడీ అమిత్యాలు కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకమైనటువంటి కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. రాజ్యాంగాన్ని మార్చాలని సంకల్పంతో మనువాదులు బిజెపి పార్టీ ప్రయత్నిస్తుందని మండిపడ్డారు. ఆర్ఎస్ఎస్ మనువాదులు మహాత్మా గాంధీని చిన్నగా చేస్తూ మాట్లాడుతూ మహాత్మా గాంధీ వల్ల ఈ దేశానికి చాలా నష్టం జరిగిందని చెప్పి విద్యార్థులకు యువకులకు సమావేశాలు పెట్టి తప్పుదోవ పట్టిస్తున్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ముల సునీతమురళీధర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ ఆవుల భిక్షపతి, డోర్నకల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శాగంటి సందీప్, సినియర్ నాయకులు బిక్కు, గ్రామ నాయకులు సేవ్య, యూత్ మండల అధ్యక్షులు దాసరి రాజు ముదిరాజ్, మాజీ సర్పంచ్ గంగన్న, మేగ్య, వెంకటీయ్య, గ్రామ అధ్యక్షులు రమేష్, మురళీ, కిరణ్, యాకుబ్, ఎస్టీ నాయకులు వెంకన్న, దాసరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వడ్డించేవాడు మనవాడు కావాలి... జన గణనలో కుల గణన తప్పనిసరిగా జరగాలి

## బీసీలకు తీరని అన్యాయం బీసీ దళపతి డాక్టర్ పరికిపండ్ల అశోక్

## ఢిల్లీ కాన్స్టిట్యూషన్ క్లబ్లో మేధావుల మేధో మధనం




**మహబుబాబాద్ తెలంగాణ సేన ఎప్రిల్ :** వడ్డించేవాడు మనవాడు అయితే ఏ మూలకు కూర్చున్న మెండుగా ము క్కలు తినవచ్చనే పురాతన సామెత బి.సి రిజర్వేషన్ల విషయంలో అక్షరాల సత్యమని బీసీ దళపతి డాక్టర్ పరికిపండ్ల అశోక్ పేర్కొన్నారు. సోమవారం నాడు న్యూఢిల్లీ లోని కాన్స్టిట్యూషన్ క్లబ్ లో ఆల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్స్ యూనియన్ ఆధ్వర్యంలో కిరణ్ అధ్యక్షతన జరిగిన %=ూూణ హీూ్రా ూ దీ.జ =జుూజు=ూూూ×ూచీూ% అనే అంశంపై జరిగిన సదస్సులో డాక్టర్ అశోక్ పాల్గొని మాట్లాడుతూ భారతదేశంలో బిసి రిజర్వేషన్స్ ముందుకు వచ్చిన ప్రతిసారి కోర్టుల్లో అగ్ర కులాల వర్గాలు అడ్డు పుల్ల వేసి నిలువరిస్తున్నాయని, జ్యుడిషరీ పోస్టులలో మన వాళ్ళు లేకపోవడం, ఉన్నా కూడా బలమైన ఫోర్సు గా సంఖ్యాబలం లేకపోవడం మన దురదృష్టం అని ఆవేదన వెలుబుచ్చారు. ఇక్కడికి వచ్చిన యువతలో ప్రతి కులం నుండి ఒక నాయకుడు ఎదిగి రాజ్యాధికారం దిశగా పయనించాలని కోరారు. బిసి రిజర్వేషన్ల విషయంలో తమిళనాడు మోడల్ ను ఆచరణలోకి తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరారు. ఏ ఉద్యమము లేని %జుఔ% బిల్లును ఆగమేఘాల మీద పార్లమెంటులో ఆమోదం తెలిపి బీసీలకు కేంద్ర ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందని అన్నారు. బిసి మేధావులు, సామాజిక కార్యకర్తలు ఇటువంటి కీలక సమయంలో జాగ్రత్తతో వ్యవహరించి సఫలం కావాలని తెలిపారు. ఈ సదస్సులో తమిళనాడు మోడల్ గురించి %ణవీఖ% పార్లమెంటు సభ్యులు విల్సన్ వివరించగా, బీపీ మండల్ మనవడు సూరజ్ మండల్ , బిసి ఇంటలెక్చువల్ ఫోరం విశ్రాంత ఐఏఎస్ అధికారి చిరంజీవులు, ఆల్ ఇండియా ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు ఆళ్ళ రామకృష్ణ లు ప్రసంగించగా, ఢిల్లీలోని జవహర్లాల్ నెహ్రూ యూనివర్సిటీ , హైదరాబాదులోని సెంట్రల్ యూనివర్సిటీ మరియు ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు పాల్గొన్నారు.

# అఖిలభారత నిరసన దినం పై విస్తృత ప్రచారం



**మహబుబాబాద్ టౌన్ తెలంగాణ సేన ఎప్రిల్ :** కేంద్రంలోని మోడీ సర్కార్ అనుసరిస్తున్న కార్మిక రైతు విద్యార్థి యువజన వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఏప్రిల్ 8న రేపు జరగబోయే అఖిలభారత నిరసన దినాన్ని మహబూబాబాద్ లో నేడు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో విస్తృత ప్రచారం చేశారు. సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి మాట్లాడుతూ దేశ ప్రజానీకాన్ని కష్టాలకు గురి చేస్తూ కార్పొరేట్ కంపెనీల లాభాలను పెంచడానికి మోడీ సర్కార్ కుట్ర చేస్తుందని అన్నారు. వ్యవసాయ రంగాన్ని దెబ్బ తీసే విధంగా వ్యవసాయ మార్కెట్ల విధానం రద్దు రుణమాఫీ చేయకపోవడం గిట్టుబాటు ధర చట్టం ఇచ్చిన హామీని విస్మరించటం మోడీ సర్కార్ చేస్తుందని అన్నారు. కార్మిక వర్గం తమ రక్తాన్ని చిందించి సాధించుకున్న చట్టాలను రద్దు చేస్తూ సంఘం పెట్టుకొని సమ్మె చేసి వేతనాలు పెంచుకునే హక్కును కాలరాస్తున్న నాలుగు లేబర్ కోడ్స్ కార్మిక ద్రోహమైన వన్నారు. నూతన జాతీయ విద్యా విధానం 2020 పేరుతో అశాస్త్రీయ భావాలను పెంపొందించే,మత ఉన్మాదులను తయారు చేసే ఈ విద్యా విధానాన్ని విరమించుకోవాలని అన్నారు. దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం అధిక ధరలు పేదరికం తదితర కీలక సమస్యల నుండి ప్రజల దుష్టి మళ్లించేందుకే హిందూ ముస్లిం గొడవలు అని దీనిని ప్రజలు అర్థం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. భారతదేశ ఉత్పత్తులపై ట్రంప్ సర్కార్ విధిస్తున్న పన్నుల విషయంలో దొంగ నిద్రను నటిస్తున్నాడని అన్నారు. దేశ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్న ట్రంప్ విధానాలను ఎందుకు వ్యతిరేకించడం లేదని ప్రశ్నించారు. దీనిపై దేశవ్యాప్తంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 8న అఖిలభారత నిరసన దినం జరపాలని పిలిపించిందని ఆయన తెలిపారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మహబూబాబాద్ డివిజన్ సహాయ కార్యదర్శి బిల్లా కంతి సూర్యం మాట్లాడుతూ రేపు జిల్లా కేంద్రంలో ఫారెస్ట్ ఆఫీసు నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహిస్తున్నామని దీనిలో ప్రజలు ప్రజాస్వామిక వాదులు ఇతరులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ ప్రచార కార్యక్రమంలో కేసముద్రం సంయుక్త మండలాల కార్యదర్శి పైన్ల యాకయ్య, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఉమ్మ గాని సత్యం తోపాటు విజయ్ మల్లేష్ అనిల్ వినోద్ పవన్ సంతు తదితరులు ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ముధోల్లో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు



**ముధోల్, మార్చ్ 07:తెలంగాణ సేన న్యూస్ :** మండల కేంద్రమైన ముధోల్లోని వివిధ వార్డుల్లో పారిశు ద్ధ్య ప ను లను ముమ్మరంగా చేపడుతున్నట్లు గ్రామపంచాయతీ ఈవో అన్వర్ అలీ అన్నారు. మురికి కాలువలను శుభ్రం చేసి ఎప్ప టికప్పుడు తీసిన మట్టిని తొలగించే పనులు చేప డుతున్నారు. అదేవిధంగా చెత్తాచెదారాన్ని ఇంటింటా తిరుగుతూ సేకరించి వాహ నంలో తరలిస్తున్నారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడు తూ ప్రజలు తమ వంతు బాధ్యతగా గ్రామపంచాయతీ సిబ్బందికి సహకరించాలని కోరారు. చెత్తను మురుగు కాలువల్లో వేయకుండా చెత్త బండి లోనే వేయాలన్నారు. ప్రజలసహకారంతో పారిశుద్ధ్య పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడానికి తమ వంతుగా కృషి చేస్తామన్నారు. ఇప్పటికే వార్డుల వారీగా మురుగు కాలువలను శుభ్రం చేసే పనులు చేపట్టడం జరిగిందని వెల్లడించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరుగుతుందన్నారు.


# ఇర్ప చంద్రమ్మకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేసిన

## బొల్లు రమేష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్



**కొత్తగూడ తెలంగాణ సేన :** మండలంలోని పెగడపల్లికి చెందిన ఇర్ప చంద్రమ్మ గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్న తరుణంలో నర్సంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోల్లు రమేష్ వారిని మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స చేయించి దానికి సంబంధించిన ఖర్చులు తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క కు తెలుపగా వెంటనే సానుకూలంగా స్పందించి దానికి సంబంధించిన బిల్లుల ఆధారంగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును మంజూరు చేశారు నేడు సీతక్క ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య నేతృత్వంలో 35 వేల రూపాయల గల చెక్కును లబ్ధిదారులకు అందజేసిన బొల్లు రమేష్, కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు పోతుగంటి సాయి మల్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈక శ్రీనివాస్.

# ఐకెపి ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు ప్రారంభం



**తెలంగాణ సేన న్యూస్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం గిరి పల్లి, జాలిగామ, అహమ్మ దీపూర్ గ్రామా లలో సోమవారం వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం సన్నబడ్లకు 500 బోనస్ ఇస్తుందని అన్నారు, ఈ కార్యక్రమంలో ఐకెపి అధికారులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఆత్మ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు యం రాజు,నక్క రాములు గౌడ్, ఉడెం శ్రీనివాస్ రెడ్డి, గుంటుకు శ్రీనివాస్, సుఖేందర్ రెడ్డి, జంగం రమేష్, అజ్గర్, ప్రభాకర్,కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యశాలను సందర్శించిన జడ్జీలు"

## సురేష్, సీనియర్ సివిల్ జడ్జి తిరుపతి,అదనపు జూనియర్ సివిల్ జడ్జి




**మహబుబాబాద్ తెలంగాణ సేన ఎప్రిల్ :** ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఏరియా ప్రభుత్వ వైద్యశాలను సురేష్, సీనియర్ సివిల్ జడ్జ్ మరియు సెక్రటరీ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, మహబూబాబాద్ మరియు అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ తిరుపతి సందర్శి ంచారు, ఈ సందర్భాన్ని పురస్కరించుకొని జడ్జి మాట్లాడుతూ వైద్యశాలలో ఉన్న అన్ని అధునాతనమైన పరికరాలను మరియు సౌకర్యాలను రోగులు ఉపయోగించుకోవాలని సూచించారు వైద్యశాలలోని ప్రతి వార్డును సందర్శించి అక్కడ ఉన్న సౌకర్యాలను గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు అదేవిదంగా రోగుల బాగోగులను, వారికి అందే వైద్యం, మందులు, ఆహారం మొదలైన సౌకర్యాల గురించి సవివరంగా తెలుసుకొని రోగులు తమ తమ పరిసరాలలో పరిశుభ్రతను పాటించాలని ఆ పరిశుభ్రతే సగం రోగాలను తగ్గిస్తుందని, స్వయంగా శుభ్రతను పాటించే విధంగా వారిని ప్రోత్సహించాలని, వైద్యాధికారులకు సూచించెను. ఈ కార్యక్రమంలో వైద్యశాల సూపరిండెంట్ శ్రీనివాసరావు, ఆర్ఎంఓ జగదీశ్వరరావు, మహబూబాబాద్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పెండ్యాల దేవేందర్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు సూపరిండెంట్ సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

# అదరహో జయతి జయ మామ భారతం



**ఆదిలాబాద్ జిల్లా ఏప్రిల్ 07 (తెలంగాణ సేన) :** ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల పరిధిలోని దుబర్ పేట్ గ్రామానికి చెందిన ప్రముఖ ఆదివాసి కళాకారుడు ఆదివాసి సకల కళా సంక్షేమ సంఘం డైరెక్టర్ కాత్లే శ్రీధర్ బృందం దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించిన జయతి జయ మామ భారతం అనే వీడియో డాక్యుమెంటరీ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా సంగీత్ నాటక అకాడమీ చైర్ పర్సన్ సంధ్య పురేచ మాట్లాడుతూ..... దేశంలోనే మొదటిసారి మినిస్ట్రీ ఆఫ్ కల్చర్ మరియు సంగీత్ నాటక అకాడమీ ఈ సంవత్సరం ఘనతంత్ర వేడుకలలో నిర్వహించిన జయతి జయ మన భారతం అనే కార్యక్రమాన్ని 5 వేల పైబడి కళాకారులతో విజయవంతంగా పూర్తి చేసి గిన్నిస్ వరల్డ్ రికార్డులు చోటు దక్కడం దేశ అదృష్టంగా భావిస్తున్నామని దీనికి ఎంతో కృషి చేసిన కళాకారులకి చక్కని గుర్తింపు వస్తుందని భవిష్యత్తులో అనేక కార్యక్రమాలలో చక్కని ప్రదర్శనలు చేస్తారని ఈ యొక్క పాటని దేశ చరిత్రలోనే మొదటిసారి చరిత్రను తిరగ రాసే పాటగా వీడియో డాక్యుమెంటరీ ఉంటుందని పేర్కొన్నారు. ప్రముఖ ఆదివాసి కళాకారుడు డైరెక్టర్ కాత్లే శ్రీధర్ మాట్లాడుతూ.... జయతి జయ మామ భారతం అనే కార్యక్రమనికి మాకు అవకాశం లభించడమే మా అదృష్టం అంటే ప్రపంచ గిన్నిస్ రికార్డులు మాకు స్థానం లభించడం విశేషంగా నిలిచిందని ఇది మా జీవితంలోనే మరువలేని మధురానుభూతిగా నిలుస్తుందని ఈరోజు దేశం గర్వించదగ్గ పాటను వీడియో డాక్యుమెంటరీ ద్వారా చిత్రీకరిస్తున్న మినిస్ట్రీ ఆఫ్ కల్చర్ సంగీత్ నాటక అకాడమీ చైర్ పర్సన్ సంధ్య గారికి మరియు జానపద గిరిజన నృత్యాలు ఆఫీసర్ మనిషి గారికి మాకు ఇంత చక్కని అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. కార్యక్రమంలో ఆదివాసి సకల కళా సంక్షేమ సంఘం కార్యదర్శి కాత్లే ఆనంద్ కళాకారులు గంగోత్రి రీతు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సికింద్రాబాద్ శాసనసభ్యులు పద్మారావు గౌడ్ జన్మదిన వేడుకలు

## కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ

**సికింద్రాబాద్, తెలంగాణ సేన న్యూస్ :** కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ శాసనసభ్యులు పద్మారావు గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు నామలగుండు లోని శ్రీ అభయాంజనేయ ఆలయంలో పద్మారావు గౌడ్ గారి పేరుతో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆ తరువాత బ్రాహ్మణ బస్తీలోని %ూ ా% ఓల్డేజ్ హోంలో వృద్ధులతో కలిసి కేక్ కట్ చేశారు అనంతరం వారికి దుస్తులతో పాటు పండ్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కార్యకర్తలతో కలిసి మొక్కను నాటారు ఈ సందర్భంగా కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ గారు మాట్లాడుతూ నాకు రాజకీయ జీవితాన్ని ఇచ్చిన గొప్ప వ్యక్తి ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ గారు నిండు నూరేళ్ళు ప్రజా సేవలో ఉండాలని ఆకాంక్షించారు. ప్రజల మనసును గెలిచి 4 సార్లు ఎమ్మెల్యేగా గెలిచి సికింద్రాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో ముందుకు నడిపిస్తున్నాడు అని కొనియాడారు ఆ అభయాంజనేయ స్వామి వారి ఆశీస్సులు మా ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ గారిపై ఉండాలని నిండునూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో నాయకులు కరాటే రాజు,రాజా సుందర్ శైలెందర్,శరణ్,దుర్గ ప్రసాద్ సాప రాజు,మహేష్,పోతారం శ్రీనివాస్ మహిళ నాయకురాలు మణి మంజరి,లక్ష్మి,కాంతమ్మ,అనిత,లలిత,అరుణ, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ ఆలయంలో శ్రీరామనవమి వేడుకలు

**సికింద్రాబాద్, తెలంగాణ సేన న్యూస్ :** సికింద్రాబాద్ చిలకలగూడ హనుమాన్ ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా సీతారామ కల్యాణం ఘనంగా నిర్వహించారు, ఈ కళ్యాణ వేడుకలకు భక్తులు పెద్ద ఎత్తున స్వామి వారిని భక్తి శ్రద్ధతో దర్శించుకున్నారు ఈ కార్యక్రమానికి, ఆలయ ఈవో శ్రీనివాసులు ఆలయ పంతులు క్రాంతి ఆలయ క్లార్క్ శకుంతల ఆలయ స్లీపర్ భాగ్యమ్మ ఆలయ వాచ్మెన్ రవీందర్ ఈ ఎల్ మన్మాద్ కుమార్ గౌడ్ శీను సతీష్ కుమార్ పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# తెలంగాణ జర్నలిస్టులను ఉద్యమకారులుగా గుర్తించాలి

## సీతాఫల్మండి లొ జర్నలిస్టుల సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ

**సికింద్రాబాద్, తెలంగాణ సేన న్యూస్ :** సికింద్రాబాద్ నియోజకవర్గం సీతాఫల్మండి లోని అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం భాగ్యనగర్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు సత్యంగౌడ్, జనరల్ సెక్రటరీ మున్నూరు చందు ఆధ్వర్యంలో తెలంగాణ జర్నలిస్టుల సమ్మేళనం పోస్టర్ను ఆవిష్కరించారు. ఏప్రిల్ 13వ తేదీ న సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన జర్నలిస్టుల సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ జర్నలిస్టు ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు మోహన్ బైరాగి, టి యు జేఏసీ సెక్రటరీ జెనరల్ తుమ్మల ప్రఫుల్ రాంరెడ్డి, చర్చల చంద్రన్న ప్రసాద్, సీనియర్ జర్నలిస్టులు బ్రహ్మం, చికోటి శ్రీనివాస్, భాస్కర్, కే రాజేంద్ర ప్రసాద్,మద్దెర్ల కిరణ్, శ్యామ్, ఉద్యమ కళాకారుల వేదిక అధ్యక్షులు వేముల యాదగిరి, తెలిపారు. భాగ్యనగర్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్యం గౌడ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో క్రియాశీలక పాత్ర పోషించిన జర్నలిస్టుల పరిస్థితి నేడు ఆగమ్యగోచరంగా మారిందని,తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు వార్తలు రాసి ఉద్యమాన్ని ప్రపంచానికి చాటి చెప్పారని, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న జర్నలిస్టులతో పాటు, ఉద్యమ వార్తలు రాసిన జర్నలిస్టులను ఉద్యమకారులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రింట్, ఎలక్ట్రానిక్, ఫోటో, వీడియో, డెస్క్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో తెలిపిన విధంగా తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. తెలంగాణ జర్నలిస్టుల సమ్మేళనం కార్యక్రమం కు ఫోటో, వీడియో,ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొని విజయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలొ ఉద్యమ కళాకారుల వేదిక డోలక్ యాదగిరి, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

# పల్లవి ఫుడ్ కోర్ట్ ఆధ్వర్యంలో పులిహోర పంపిణీ

**తెలంగాణ సేన న్యూస్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో పల్లవి ఫుడ్ కోర్ట్ వద్ద నిర్వాహకులు పులిహోర బెల్లం పానకం పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్ మాట్లాడుతూ పల్లవి ఫుడ్ కోర్ట్ వారికి అభినందనలు తెలుపుతూ వినియోగదారుల మన్నన పొందుతూ వ్యాపారంలో ముందుకు సాగడం అభినందనీయమని వారికి అభినందనలు తెలిపారు, శ్రీరామనవమి సందర్భంగా పులిహోర బెల్లం పానకం పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో సతీష్,శ్రీనివాస్,వినయ్, తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య ను పరామర్శించిన ఎమ్మెల్సీ యాదవ రెడ్డి

## మాజీ కౌన్సిలర్ ఉప్పల మెట్టెయ్యకు మాతృ వియోగం

**తెలంగాణ సేన న్యూస్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య మాతృమూర్తి అనారోగ్యంతో స్వర్గస్తులయ్యారు సోమవారం విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, తాజా మాజీ కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య ను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు వారితో పాటు తాజా మాజీ జడ్పీటీసీ పంగ మల్లేశం,నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, కైలాస ప్రభాకర్, ఆదిమూలం నారాయణ,లయన్స్ క్లబ్ సభ్యులు,వివిధ పార్టీల నాయకులు తదితరులు ఉన్నారు.

# వైభవంగా శ్రీ రాముని శోభయాత్ర అలరించిన యువకుల నృత్యాలు





**ముధోల్:07ఏప్రిల్(తెలంగాణ సేన న్యూస్) :** మండల కేంద్రమైన ముధోల్ లో శ్రీరామనవమి వేడుకలు ముధోల్ ఉ త్సవ కమిటీ,హిందూ వాహిని ఆధ్వ ర్యంలో వైభవపేతంగా ఆదివారం జరిగాయి. ముందుగా శ్రీ రామ మంది రంలో సీతారాముల కళ్యాణం వేదపం డితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ప్రత్యేకం గా అలంకరించిన ట్రాక్టర్ లో శ్రీరాము ని విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. హిందు వా హిని, ఉత్సవ కమిటీ సభ్యులు శ్రీరా మునికి మంగళ హారతులను చేసి శో భాయాత్రను ప్రధాన వీధుల గుండా డీ జే సౌండ్ల మధ్య యువకుల నృత్యాలు పలువురిని ఎంతగానో ఆకట్టుకున్నా యి. జైశ్రీరామ్.. జైశ్రీరామ్ రామలక్ష్మ ణ జానకి జై భోలో హనుమానుకి అం టూ శోభయాత్రను కొనసాగించారు. శోభయాత్రలో ముధోల్ ఎమ్మెల్యే పవా ర్ రామారావు పటేల్ హాజరై శ్రీరాము నికి ప్రత్యేక పూజలను చేసి మొక్కుల ను చెల్లించుకొని, భక్తిపాటల పైన ఎ మ్మెల్యే డ్యాన్స్ చేసి యువకులను ఉత్తేజపరిచారు. అదేవిధంగా శ్రీరామ నవమి సందర్భంగా ముధోల్ చైతన్య యూత్, మున్నూరు కాపు సంఘం, ఓంకార్ యూత్ ఆధ్వర్యంలో పలు ప్రధాన కూడళ్ల వద్ద మజ్జిగ ఏర్పాట్లను చేశారు. అనంతరం శ్రీ రామాలయం వ ద్ద ఏర్పాటుచేసిన అన్నదాన కార్య క్రమంలో భక్తులు పాల్గొన్నారు. ఏలాం టి అవాంచనీయ సంఘటనలు జరగ కుండా ముధోల్ సిఐ మల్లేష్ ఆధ్వర్యం లో ముధోల్ ఎస్సై సంజీవ్, ట్రేని ఎస్సై శ్రావణి, 35 మంది పైగా పోలీస్ సిబ్బం ది, బందోబస్తు నిర్వహిస్తున్నారు.

# శ్రీరామ అయోధ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన శోభాయాత్ర



**బాసర: ఏప్రిల్07:తెలంగాణ సేన న్యూస్ :** నిర్మల్ జిల్లా: బాసర మండల కేంద్రంలో కీర్గల్ కె గ్రామంలో శ్రీరామ అయోధ్య ట్రస్ట్ యూత్ అద్వర్యంలో ఘనంగా నిర్వహించిన శ్రీరామనవమి ఉత్సవాలు ఆదివారం రోజున శ్రీరామనామం ఆలయం ప్రాంగణం జైశ్రీరామ్ అంటూ నినాదాలుతో మార్మోగింది. ఉదయాన్నే లేచి వాకిళ్లలో కల్లాపి చల్లి రంగు రంగుల ముగ్గులు వేశారు. గుమ్మాలకు మామిడి ఆకులతో తోరణాలు కట్టారు. ఇంట్లో ప్రత్యేక పూజలు చేసి దీపాలను వెలిగించారు. కిటకిటలాడిన కీర్గల్ . గ్రామం ఉత్సవమూర్తుల శోభాయాత్ర హనుమాన్ మందిరం నుండి రామ్ మందిర్ వరకు నిర్వహించారు. భక్తుల కోలాటం, నృత్యాలు, భజనలు ఆకట్టుకున్నాయి. ఆలయాల్లో ప్రత్యేక పూజలు, హనుమాన్ చాలీసా పారాయణం, సీతారాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు.. కార్యక్రమాల భక్త జనసంద్రం నిండిపోయింది కనులారా వీక్షించారు. ఆలయాల వద్ద పూజలు నిర్వహించిన ఇలాంటి సంఘటనలు జరగకుండా ముందు ఉండి నడిపించిన శ్రీరామ అయోధ్య ట్రస్ట్ యువకులు అనంతరం భక్తులకు అన్నదానం స్వీకరించారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
మంగళవారం 08 - 04 - 2025

## యాక్సిడెంట్స్ అయిన క్షతగాత్రుని పరామర్శించిన గుండెబోయిన నాగమణి మహబూబాబాద్ జిల్లా మహిళ మోర్చ అధ్యక్షురాలు



**ఇల్లందు తెలంగాణ సేన ప్రతినిధి :** మహబూబాబాద్ జిల్లా ఇల్లందు నియోజకవర్గం బయ్యారం మండలం సింగారం గ్రామానికి చెందిన బిజెపి గ్రామశాఖ అధ్యక్షులు చాట్ల లక్ష్మీపతి మేనల్లుడు గత ఐదురోజుల క్రితం బై యాక్సిడెంట్స్ అయి తలకు తీవ్ర గాయం తగిలి మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ధరణి ఆస్పత్రిలో చికిత్స పోందుతన్న సంగతి తెలిసి ఈ రోజు వారిని మహబూబాబాద్ జిల్లా మహిళ మోర్చ అధ్యక్షురాలు గుండెబోయిన నాగమణి సందర్శించి పరామర్శించటం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు జంపాల శ్రీను,పూనెం రాంబాబు మండల గిరిజన మోర్చ అధ్యక్షులు వాంకుడోత్ వీర్యా నాయక్ పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో నెరవేరిన ఇండ్ల కళ



**ఖానాపురం తెలంగాణ సేన న్యూస్ :** ఇందిరమ్మ ఇండ్లతో పేద ప్రజల్లో ఆనందం.... ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఖానాపురం మండలం రాగంపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసి ముగ్గులు పోసిన గౌరవ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు సమావేశం ఏర్పాటు చేసిన సందర్భంలో మాట్లాడుతూ ఇల్లు లేని అర్హులైన ప్రతి నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ప్రజలు ఎవరు ఆందోళన చెల్లకూడదని సూచించారు ఎస్సీ,ఎస్టీలకు ఇంటి నిర్మాణానికి ఆరు లక్షల రూపాయలు,బీసీ ఇతర సామాజిక వర్గాలకు ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ ఛైర్మెన్ పాలాయి శ్రీనివాస్,ఆర్డీఓ ఉమారాణి,డీఈ హౌసింగ్ విష్ణువర్ధన్ రెడ్డి, తహసీల్దార్, ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధుల,కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి




**నర్సంపేట తెలంగాణ సేనా న్యూస్ :** నర్సంపేట మండలం పర్శునాయక్ తండా గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి లి ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ ఛైర్మెన్ పాలాయి శ్రీనివాస్,ఆర్డీవో ఉమారాణి,తహసీల్దార్ రాజేష్,హౌసింగ్ డీఈ విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఎంఎల్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ



**వరంగల్ తెలంగాణ సేన ప్రతినిధి :** న్యూడెమోక్రసీ పార్టీ అనుబంధ సంస్థల. అఖిల భారత రైతు – కూలీ సంఘం ఆలిండియా కేత్ మజ్దూర్, కిసాన్ సభ ఆధ్వర్యంలో వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ కూడలిలో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగినది దీని సందర్భంగా ఆరెల్లి కృష్ణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ దేశంలో ముఖ్యంగా మధ్య భారతంలో ఆదివాసులపై మోడీ ప్రభుత్వం చేస్తున్న దాడులు అత్యాకాండను తక్షణమే ఆపాలని అడవులను అడవి సంపదలను బడ కార్పొరేట్ సంస్థలకు అప్ప చెప్పడాన్ని ఉపసంహరించుకోవాలని అలానే ఆదివాసులపై జరుగుతున్న అత్యాకాండలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపి దోషులను శిక్షించాలని 1/70 పేసా. అడవి హక్కుల చట్టం. (2026) ను అమలు చేయాలని ఆదివాసుల భూమి హక్కులను. జీవించే హక్కును ప్రశ్నించే హక్కును పోరాడే హక్కును మోడీ ప్రభుత్వం కాలరాస్తుందని దానికి వ్యతిరేకంగా ప్రతిఘటించాలనీ ప్రజలకు విజ్ఞప్తి చేశాడుఅలానే ఏప్రిల్ 20న మహబూబాద్. ఏప్రిల్ 25న భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ 27న ములుగు జిల్లా కేంద్రాలలో జరుగు సదస్సులను విజయవంతం చేయాలని ఆరెల్లి కృష్ణ ఈ సందర్భంగా కోరారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బైర బోయిన ఐలయ్య అనుబంధం మిల్ అండ్ అమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మరియు పట్టణ నాయకులు రఘుసాల సుమన్. జెన్నారం రాజేందర్. చిక్కుల మొగిలి. ఎడబోయిన శీను. దోనెటి కనకయ్య శీను. వడ్ల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## నీలోజు ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణం



**కొత్తగూడ తెలంగాణ సేన :** మండలంలోని నీలంపల్లిలో శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకొని నీలంపల్లి గ్రామస్తులు స్థిర నివాసి దుగ్గొండి లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న నీలోజు వెంకటేశ్వర్లు వారి కుటుంబ సభ్యులతో గ్రామ పెద్దలు గ్రామ దొరా పటేల్ మాజీ ప్రజా ప్రతినిధులు వారి సమక్షంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా కనుల పండుగగా నిర్వహించారు కళ్యాణం లో హైందవ సాంప్రదాయ ప్రకారం వరుడు రామయ్య తండ్రి వధువు సీతమ్మ తల్లికి కళ్యాణం నిర్వహించారు పచ్చని పందిళ్లు వేద మంత్రోత్సరణ తో ముత్యాల తలంబ్రాలు జీలకర్ర బెల్లం పానకం ధూప దీప నైవేద్యాలు తీర్థ ప్రసాదములు సమకూర్చి భక్తులకు స్వామివారి ప్రసాదం పానకం అక్షింతలు పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు వినుకొండ శ్రావణి ప్రవీణ్ కాగితాలు సోమయ్య చారి కాగితాలు బ్రహ్మాచారి ముసుగు మల్లయ్య పెండ్లి మోహన్ యార కుమార్ కడుగుల బొంది రెడ్డి పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణలో భాగంగా ఇండ్లు షాపులు కోల్పోతున్న బాధితులను పరామర్శించిన

### అందోల్ మాజీ శాసనసభ్యులు చంటి క్రాంతి కిరణ్



**తెలంగాణ సేన న్యూస్ (ఆదివారం) 06 :** సంగారెడ్డి జిల్లాఅందోల్ నియోజకవర్గం వట్ పల్లి మండల కేంద్రం లో రోడ్డు విస్తరణలో భాగంగా దాదాపు 40,50, ఏళ్ల నుంచి ఇల్లు షెటర్లు షాపులు జీవనోపాధిగా సాగుతున్న తరుణంలో రోడ్డు విస్తరణలో ఆకస్మికంగా నోటీసులు ఇచ్చి ఇల్లు షాపులు కోల్పోతున్న బాధితులకు ప్రభుత్వం నుంచి ఎలాంటి భద్రతా భరోసా లేకుండా కూల్చివేతలు ప్రారంభించిన ప్రభుత్వ అధికారులు మంత్రి దామోదర్ రాజనర్సింహ గారు ప్రత్యేక చొరవ తీసుకొని ప్రభుత్వం నుంచి వెంటనే బాధితులకు నష్టపరిహారం కింద ప్రతి ఒక్కరికి సాయం చేసి ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.లేనిపక్షంలో బాధితుల తరఫున బిఆర్ఎస్ పార్టీ అండగా ఉండి పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందని అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ గారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు బుద్ధిరెడ్డి గ్రామ సర్పంచ్, ప్రకాష్ గ్రామ అధ్యక్షుడు, బసవరాజ్ పటేల్ ఏంపీపీ వైస్ చైర్మన్, మధు మార్కెట్ కమిటీ డైరెక్టర్, శివాజీరావు కార్యదర్శి,వినోద్ గౌడ్ డి,సి,సి చైర్మన్, అశోక్ గౌడ్ రైతు అధ్యక్షుడు,శ్రీనివాస్ గౌడ్ , మోహిన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చర్చ అంటే భయమెందుకు?





ఫార్ములా– ఈ రేస్ విషయంలో తనపై కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సరైన సందర్భంలో, సరైన రీతిలో స్పందించారు. స్పందించడమే కాదు, ఏకంగా చర్చ పెట్టాలని స్పీకర్‌కు లేఖ రాసి విజ్ఞప్తి చేయడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మరింత ఇరుకున పెట్టారు. అంతేకాదు, అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి కాబట్టి, సభలోనే చర్చ పెట్టాలని సీఎం రేవంత్‌కు బహిరంగంగా సవాల్ విసరడం మరో డేరింగ్ స్టెప్. బహుశా కేటీఆర్ నుంచి ఇలాంటి సవాల్ వస్తుందని కాంగ్రెస్ పార్టీ గాని, రేవంత్‌రెడ్డి అండ్ కోటరీ గాని ఊహించలేదేమో. కేటీఆర్ సవాల్‌తో ఇప్పుడు కాంగ్రెస్‌లో కొత్త టెన్షన్ మొదలైంది. అసలే ఏడాదిగా అధికార పార్టీ అనేక ఇబ్బందులు పడుతోంది. ప్రభుత్వ వ్యూహాలన్ని బూమరాంగ్ అవుతున్నాయి. ప్రతిపక్షాన్ని ఎదుర్కోవడంలో అధికార కాంగ్రెస్ విఫలమవుతోంది. ఇదెవరో గాలినపోయే గన్నారావు చెబుతున్న మాటలు కావు, ఏకంగా తెలంగాణలో ఏఐసీసీ ఇన్‌చార్జి, హైకమాండ్ దూత అయిన దీపాదాస్ మున్షీ అనేక సందర్భాల్లో చెప్పిన మాటలివి. నిన్నటికి నిన్న హైదరాబాద్‌లో కాంగ్రెస్ పరిస్థితి మరీ దయనీయంగా ఉందని.. కేటీఆర్, హరీశ్‌రావును దీటుగా ఎదుర్కొనే నాయకుడు కాంగ్రెస్‌లో లేదని ఆమె కుండబద్దలు కొట్టినట్లు చెప్పారు. అంతేకాదు, హైదరాబాద్ ప్రజలను, వారి ఆత్మగౌరవాన్ని కించపరిచేలా మాట్లాడారు. అది వేరే సంగతి. అంతకుముందు ఢిల్లీ నుంచి వచ్చి రాష్ట్రంలో ప్రతిపక్షాన్ని ఎదుర్కొనే క్రమంలో కాంగ్రెస్ ఎ లా వెనుకబడి పోతోందో వర్క్‌షాప్ పెట్టి మరీ చెప్పారు. ప్రజల దృష్టిలో విపక్షాలను విలన్లుగా, విఫల నేతలుగా చిత్రీకరించే ప్రయత్నంలో అధికార పార్టీ నేతలే విలన్లుగా మిగిలిపోతున్నారు. ఈ అంశం, ఆ అంశం అన్న తేడా లేకుండా ప్రతి విషయంలోనూ అధికార పార్టీపై ప్రతిపక్షం పైచెయ్యి సాధిస్తోంది. ఇప్పుడు ఫార్ములా– ఈ రేస్ విషయంలో కేటీఆర్‌ను కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా చేసుకున్నది. కానీ, జరుగుతున్న పరిణామాలు గమనిస్తే మళ్లీ ఆ పార్టీకి చుక్కెదురు అవుతుందనిపిస్తోంది. కాళేశ్వరం, విద్యుత్ ఒప్పందాల అంశంలో కేసీఆర్‌ను టార్గెట్ చేసిన కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు ఫార్ములా–ఈ రేస్ విషయంలో కేటీఆర్‌ను లక్ష్యంగా చేసుకొని చేతులు కాల్చుకునే ప్రయత్నం చేస్తోంది. ఫార్ములా– ఈ రేస్‌లో అవినీతి జరిగిందని, అందులో అప్పటి ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ హస్తం ఉందని ఎప్పటినుంచో కాంగ్రెస్ ప్రచారం చేస్తోంది. లీక్ వార్తలతో ప్రాపగాండా చేస్తోంది. ఇదిగో కేటీఆర్ అరెస్టు, అదిగో అంటూ కొన్ని నెలలుగా పాలన వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మరల్చే ప్రయత్నం చేస్తోంది. అధికారంలోకి వచ్చిన వెంటనే గత ప్రభుత్వం ఆనవాళ్లు లేకుండా చేస్తానని, కేసీఆర్ గుర్తులు లేకుండా చేస్తానని రేవంత్ ప్రతిజ్ఞ చేశారు. ఈ క్రమంలోనే మొదటి ఏడాది గత ప్రభుత్వాన్ని ప్రజలకు దగ్గర చేసిన పథకాలపై విష ప్రచారం, తప్పుడు ఆరోపణలు చేసి అరెస్టులంటూ ఊదరగొట్టారు. ఆ ప్రయత్నాలన్నీ బూమరాంగ్ కావడమే కాదు, మళ్లీ కేసీఆర్ పాలన కావాలని ప్రజలు బలంగా కోరుకునేలా చేశాయి. ఇప్పుడేమో పర్సనల్‌గా కేటీఆర్‌ను టార్గెట్ చేశారు. అయితే తాజాగా ఫార్ములా– ఈ రేస్ కేసు విషయమై కాంగ్రెస్ ప్రభుత్వంపై, సీఎం, మంత్రులపై ఇంటాబయట కేటీఆర్ పోరు ఎక్కువైంది. ఆ ఫ్రస్టేషన్ ముఖ్యమంత్రి, మంత్రులు మాటల్లో అనేక సందర్భాల్లో బయటపడుతూనే ఉంది. ఒకవైపు ఇంటి పోరు, మరోవైపు ఇచ్చిన గ్యారెంటీలు అమలు చేయాలని ప్రజల నుంచి వస్తున్న ఒత్తిళ్ల మధ్య ప్రభుత్వ పెద్దలు కొట్టుమిట్టాడుతున్నారు. ఫ్రస్టేషన్‌లో మనిషి విచక్షణ కోల్పోయి మాట్లాడతాడని, ఎప్పుడూ ఏ నిర్ణయం తీసుకుంటారో.. సమయం, సందర్భం లేకుండా వారి వ్యవహారశైలి ఉంటుందని సైకాలజిస్టులు చెబుతుంటారు. ముఖ్యమంత్రి, మంత్రులు కూడా మనుషులే కదా. ఫార్ములా– ఈ రేస్‌లో ఎలాంటి అవినీతి జరగలేదని, అధికారుల పాత్ర కూడా ఏమీ లేదని, తానే స్వయంగా తన మంత్రిత్వ శాఖ నుంచి నగదును నిర్వాహకులకు ట్రాన్స్‌ఫర్ చేసినట్టు కేటీఆర్ పలుమార్లు చెప్పారు. ఇందులో ఎలాంటి తప్పు జరగలేదని కేటీఆర్ చాలా సందర్భాల్లో స్పష్టం చేశారు. అయితే, తాజాగా కేటీఆర్‌పై కేసు నమోదు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ, విద్యుత్ ఒప్పందాలపై విచారణ కమిషన్ల పేరుతో కాంగ్రెస్ మొదటి ఏడాది కాలం వెళ్లదీసింది. ఒట్లు, తిట్లు, బూతులతో పాలనను గాలికొదిలేశారు. ఇప్పుడు ఫార్ములా– ఈ రేస్ కేసులో కేటీఆర్ చుట్టూ రాజకీయాలు తిప్పుతూ రెండో ఏడాది కూడా గ్యారెంటీలు అమలు చేయకుండా కాలం వెళ్లదీసే వ్యూహాల్లో అధికార పార్టీ నేతలు ఉన్నారు. ఫార్ములా–ఈ రేస్ విషయంలో ప్రభుత్వం చేస్తున్న కుట్రలపై కేటీఆర్ మొదటి నుంచి సవాల్ విసురుతూనే ఉన్నారు. లీక్ వార్తలతో కేటీఆర్‌ను భయపెట్టేందుకు సర్కారు ఎంత కఠినంగా వ్యవహరించాలని చూస్తుందో అంతే కఠినంగా తప్పు చేస్తే అరెస్టు చేసుకోవాలని కేటీఆర్ ధైర్యంగా సవాల్ చేస్తున్నారు. తాజాగా కేసుకు ముందే దమ్ముంటే అసెంబ్లీ సమావేశాల్లో ఫార్ములా– ఈ రేస్‌పై చర్చ పెట్టాలని ఏకంగా స్పీకర్‌కు, సీఎంకు లేఖ రాసి అధికార పార్టీని కేటీఆర్ ఇరుకున పెట్టారు. ఈ క్రమంలో అధికార పార్టీని డిఫెన్స్‌లో పడేశారు. కేటీఆర్ డిమాండ్ చేసినట్టు సభలో చర్చ పెడితే వాస్తవాలు తెలంగాణ సమాజానికి తెలుస్తాయి. ఒకవేళ సభలో చర్చకు పెట్టకపోతే ఇన్ని రోజులు కేటీఆర్‌పై ప్రభుత్వం చేసిందంతా తప్పుడు ప్రచారం అని జనాలకు అర్థమైపోతుంది. అందుకే, అసెంబ్లీ సమావేశాలు ముగిసే సమయంలో కేటీఆర్‌పై కేసు పెట్టించి, లగచర్ల రైతుల విడుదల విషయం మీడియాలో ప్రచారానికి నోచుకోకుండా మరో డైవర్షన్ ఎత్తుగడకు కాంగ్రెస్ సర్కార్ పాల్పడింది.

# అణ్వస్త్ర ప్రమాదం



ప్రపంచవ్యాప్తంగా ఆయుధ పోటీ క్రమంగా పెరుగుతుండటం ఆందోళనకరం. ఉక్రెయిన్‌కు అమెరికా సరఫరా చేసిన దీర్ఘకాలిక క్షిపణులు రష్యా భూభాగంపై ప్రయోగించేందుకు అనుమతిస్తూ అధ్యక్షుడు జో బైడెన్ ఇటీవల ఫర్మానా జారీచేయడంతో ఉద్రిక్తతలు ఒక్కసారిగా పెరిగాయి. ఆ వెనువెంటనే ఉక్రెయిన్ కొన్ని క్షిపణులను రష్యాపై వేసింది కూడా. దీన్ని అమెరికా ప్రత్యక్ష దాడిగా భావిస్తామని, అణ్వస్త్ర వినియోగ విధానంలో మార్పులు చేస్తామని రష్యా వెల్లడించడం ఓ ప్రమాదకరమైన మలుపు. దీంతో అణ్వస్త్ర ముప్పు మరోసారి తెరమీదకు వచ్చింది. అణ్వస్త్ర పరిమితి ఒప్పందాలను తాము ఖాతరు చేయబోమని, అవి కాలగర్భంలో కలిసిపోయినట్టేనని రష్యా సైనికదళాల ప్రధానాధికారి జనరల్ వాలెరీ గెరాసిమోవ్ తేల్చిచెప్పడం గమనార్హం. పాశ్చాత్య ప్రపంచంపై నమ్మకం సన్నగిల్లడమే ఇందుకు కారణమని ఆయన తేల్చి చెబుతున్నారు. 2002లో విధ్వంసక క్షిపణుల ఒప్పందం నుంచి అమెరికా వైదొలగడంతో అగ్రరాజ్యాల మధ్య ఆయుధ పోటీకి బీజం పడింది. అప్పటినుంచి ఒకదాని తర్వాత ఒకటిగా ఆయుధ పరిమితి ఒప్పందాలన్నీ కుప్పకూలుతూ వచ్చాయి. చివరగా మిగిలిన వ్యూహాత్మక ఆయుధ పరిమితి ఒప్పందం గడువు 2026 ఫిబ్రవరిలో ముగిసిపోతుంది. అంటే గత 50 సంవత్సరాల చరిత్రలో బడా అణ్వస్త్ర దేశాల మధ్య ఎలాంటి ఒప్పందాలు లేని పరిస్థితిని ప్రపంచం ఎదుర్కోబోతున్నది. రష్యా చేసిన ప్రకటనతో అది అంతకంటే ముందే జరిగిపోతుందేమోననే భయాలు వెంటాడుతున్నాయి. నేటిరోజుల్లో అణ్వస్త్ర సమస్య అనేది అమెరికా రష్యాలకే పరిమితం కాలేదు. చైనా కూడా ఆయుధపోటీలోకి దూకుడుగా దిగడంతో పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్టుగా తయారైంది. ఈ సరికే చైనా 500 అణ్వస్త్రాలు పోగేసుకున్నట్టు ఒక లెక్క. దశాబ్దం చివరి నాటికి ఆ సంఖ్యను వెయ్యికి, 2035 నాటికి అమెరికా, రష్యాలతో సమానంగా 1,500కు పెంచాలని చూస్తున్నది. దీనివల్ల అణ్వాయుధ పరిమితి చర్చల్లో పాల్గొనాల్సిన దేశాల సంఖ్య రెండు నుంచి మూడుకు పెరుగుతుంది. అణ్వస్త్రాల సమస్య భారత్ తలుపు తడుతున్న సూచనలూ కనిపిస్తున్నాయి. పొరుగున ఉన్న పాక్, చైనాలు ప్రకటిత అణ్వస్త్ర దేశాలు. ఇటీవల బంగ్లాదేశ్‌లో జరుగుతున్న పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రజా తిరుగుబాటు ఫలితంగా షేక్ హసీనా ప్రధాని పదవి కోల్పోయి దేశం వదిలి పారిపోయిన తర్వాత భారత వ్యతిరేక శక్తులు అధికారాన్ని చేజిక్కించుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో గత సెప్టెంబర్‌లో షహీదుజ్జమాన్ అనే వివాదాస్పద ప్రొఫెసర్ బంగ్లా–పాక్ మధ్య అణ్వస్త్ర రక్షణ ఒప్పందం కుదిరితే బాగుంటుందని చేసిన సూచన సంచలనం కలిగించింది. సాధ్యాసాధ్యాల సంగతి అటుంచితే ఇది భారత్‌కు వ్యూహాత్మకంగా ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదు. అణుయుద్ధం ఎప్పుడు, ఎవరి మధ్యన జరిగినా విజేతలంటూ ఎవరూ మిగలరనేది నిర్వివాదాంశం. మూడు దశాబ్దాలుగా ఒప్పందాలు కలిగించిన భరోసా అంతమైపోతున్నది. 1962లో క్యూబా సంక్షోభం తర్వాత మళ్లీ అణ్వస్త్రాల ఉపయోగం గురించిన మాటలు వినవస్తున్నాయి. ఇది ఎటు దారితీస్తుంది!


# ఇంగ్లిష్.. వింగ్లిష్!




**రమాయణం**

మొదట్లో మాకు ఇంగ్లిష్ ఒక సబ్జెక్టుగానే తెలుసు. అన్ని సబ్జెక్టుల్లానే.. దాన్నీ చూసేవాళ్లం, చదివేవాళ్లం! రానురానూ అది రాజులకే రాజు అని తెలియవచ్చింది. ఏడో తరగతికి వచ్చేసరికి కొందరు పిల్లలు ఇంగ్లిష్‌లో ఫెయిల్ అయ్యేవారు. క్లాసులో సార్ మార్కుల లిస్టు చదువుతూ.. ఒక్కొక్కళ్ల పేపరులోని జవాబులను పైకి చదివేవారు. అందులోని హైలైట్స్‌ను పెద్దగా స్టీరియో ఫోనిక్ సౌండ్‌తో చెప్పేవారు. దాంతో ఆ పిల్లల్లో కొందరు తలలు నేలకేసి పిచ్చి చూపులు చూసేవారు. మరికొందరు చేసేదేమీ లేక.. మిగతా వారితోబాటు కలిసి నవ్వేవారు. ఇంగ్లిష్ పాఠాలు అంటేనే.. నాకు బాగా గుర్తొచ్చే విషయాలివి. ఇక ఇంగ్లిష్‌లో అందరికన్నా ఎక్కువ మార్కులొచ్చిన వాళ్లను దేవతల్లా చూడటం కూడా నాకు అనుభవమే. చాలాసార్లు ఆ సూపర్‌స్టార్ ఇమేజ్ నేను కూడా పొందాను లెండి! 'ఓర్నీ! ఇంగ్లిష్‌కు గింత ఖదర్ ఉండుడు ఏంది?!' అనిపించేది. అంతకన్నా ఎక్కువ లెక్కలకు, ఆ వరుసలోనే సైన్సుకు కూడా విలువ ఉన్నా.. ఇంగ్లిష్ సంగతే వేరు. రాత్రిపూట తొమ్మిది గంటలకు రేడియోలో ఇంగ్లిష్ వార్తలొచ్చేవి. అందులో 'దిస్ ఈజ్ ఆల్ ఇండియా రేడియో. ద న్యూస్ రీడ్‌బై లతికా రత్నం' అని మొదలవగానే.. చెప్పరాని ఆనందం కలిగేది. 'అరే.. ఎప్పటికైనా గీమె తీరుగ ఇంగ్లిష్ మాట్లాడాలె!' అనుకొని ఆ మాటలకు అర్థం తెలియకున్నా.. అచ్చం అలాగే అనుకరించేదాన్ని. ఆ మాటలను మళ్లీ మా క్లాసులో లీజర్ పీరియడ్‌లో నోటికి చదువుతుండేదాన్ని. మా దోస్తులందరకూ పరమానందపడి.. "అబ్బ! రమకు ఎంత ఇంగ్లిషొచ్చో! ఏం చదువుతున్నది పో!" అనేవారు. అప్పుడు సంబరంగానే ఉండేది గానీ.. ఆ తరువాతే నా రోగం కుదిరింది. మా క్లాస్‌మేట్స్ ఇంగ్లిష్‌లో ఏ డౌట్ వచ్చినా నన్నే అడిగేవారు. "పీయూటీ.. పుట్ అయితే, సీయూటీ.. కట్ ఎట్ల అయితదబ్బా?!"అనీ, "సీ అక్షరాన్ని ఒకసారి 'స' పలుకుతరు, ఒకసారి 'క' పలుకుతరు. ఎందుకబ్బా?!" అని ప్రశ్నలతో నన్ను చుట్టుముట్టేవారు. ఆ ఇంగ్లిష్ రూల్స్ నేనే కనిపెట్టినట్టు అడుగుతుంటే.. ఏం చేయాలో తోచక.. "ఎమ్మోనోయ్! నాక్కూడ తెల్వదు. కనుక్కోని చెప్త!" అని సాయంత్రం అమ్మను అడిగేదాన్ని. అమ్మ నవ్వి.. "నాకు ఇంగ్లిష్ ఎక్వ తెల్వదు బిడ్డా! ఏదో చిన్న చిన్నవి చెప్త!" అనగానే.. 'మా అమ్మకు కూడా తెలియని విషయం ఉంటుందా!?' అని తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యేదాన్ని. చాలారోజుల వరకు ఆ ప్రశ్నలకు సమాధానాలను నాకు ఎవరూ వివరంగా చెప్పలేకపోయేవారు. నేను తొమ్మిదో తరగతిలో ఉండగా బళ్లో మా ఆడపిల్లల మధ్య ఓ ఒప్పందం జరిగింది. అందుకు మూల కారణం మా కజిన్ వకుళక్క. వాళ్ల మామయ్యల్లో ఒకాయన బ్యాంకు మేనేజర్, ఒకాయన ఇంజినీర్, మరొకాయన డాక్టర్.. ఇలా పెద్ద ఉద్యోగాల్లో ఉండటం వల్ల తను ఎక్కువగా హైదరాబాద్‌కూ, ఇతర నగరాలకూ వెళ్తుండేది. అలా వెళ్లి వచ్చినప్పుడల్లా ఓ కొత్త విషయం పట్టుకొచ్చేది. ఈసారి రాగానే.. "ఏయ్.. మన గర్ల్స్ అందరం ఇంగ్లిష్‌లోనే మాట్లాడుకుందాం. అట్లయితె మనకు మస్తు ఇంగ్లిష్ ఒస్తది!" అన్నది. "మనకు అస్సలుకే ఇంగ్లిష్‌రాదు గదబ్బా! ఏమి రాంది ఎట్ల మాట్లాడుత?! ఇన్నోల్లు అందరు నవ్వుతరు" అన్నది.. మా ఫ్రెండ్స్‌లో ఓ అపశకున పక్షి. "ఏహె! ఏం కాదు తియ్యి. నవ్వేటోండ్లేమన్న పండితులా?!" అన్నది మా కజిన్. ఆ క్షణం నుంచీ మేం ఏం మాట్లాడినా.. వచ్చీ రాని ఇంగ్లిష్‌లోనే మాట్లాడాలని శిఖరాగ్ర సమావేశంలో నిర్ణయించారు. ఇక చూస్కోండి.. ఒక్కొక్కళ్ల ప్రతాపం ఒక్కో మాదిరిగా చూపించడం మొదలుపెట్టారు. "నువ్వు ఒస్తున్నవా?!" అనేదానికి.. "యూ కమింగ్?" అనీ, "నేను నీళ్లు తాగుతున్నా" అనేందుకు.. "అయామ్ వాటర్ డ్రింకింగ్" అనీ.. ఇలా ఇంగ్లిష్‌కి వేరే డిక్షనరీనే మొదలు పెట్టారు. ఓసారి ఇలాగే మాటల మధ్యలో కంకులను ఇంగ్లిష్‌లో ఏమంటారో నాకు అస్సలు గుర్తు రాలేదు. కంకులంటే మాకు మక్కజొన్న కంకులే! వెంటనే అక్కను అడిగాను. తను తడుముకోకుండా చెప్పింది. "అయ్యో! గదిగూడ తెల్వదా?! కంక్స్ అంటరు" అన్నది. ఆ తరువాత 'మెయిజ్' అన్నమాట గుర్తొచ్చి ఇద్దరం పడీపడీ నవ్వుకున్నాం. మాకు నైంత్‌లో వాసుదేవ రావు సర్, టెంత్‌లో ఎమాన్యూల్ సర్ ఇంగ్లిష్ ఎంత బాగా చెప్పేవారంటే.. నాకు నేనే ఇంగ్లిష్ పాఠం కింది ప్రశ్నలకు జవాబులు రాసుకొచ్చేదాన్ని. అది చూసి ఒకట్రెండు కరెక్షన్స్ చెప్పి.. మొత్తం క్లాసుకంతా అవే జవాబులు రాయించేవారు. అమ్మాయిల బ్యాచ్ ఇంకొక సిస్టం ప్రవేశపెట్టింది. ప్రతివాళ్లకూ ఒక క్లోజ్ ఫ్రెండ్ ఉండాలనీ, వాళ్లని 'దూ' అనాలని ఆ తీర్మానం ఉద్దేశం. 'ఒకళ్లకు ఒక్కరే దగ్గరి ఫ్రెండు ఎట్ల ఉంటరు?! కనీసం ఇద్దరు ముగ్గురు ఉండాలె గానీ!' అనేది నా అభిప్రాయం. ఎవరి క్లోజ్ ఫ్రెండైనా ఓరోజు స్కూలుకి రాలేదంటే ఆమె ఫ్రెండును.. "ఏందోయ్.. మీ దూ ఏది?!" అనడిగేవారు. ఆ మధ్య ప్రభాస్ ఏదో సినిమాలో ఫ్రెండ్స్‌ని సంబోధిస్తూ.. "డ్యూడ్" అంటుంటాడు. అది చూశాక మేము స్కూలు రోజుల్లో 'దూ' అని పిలుచుకున్నది గుర్తొచ్చి.. 'అరె.. మేం అప్పుడే గింత దూరం ఆలోచించినమా?!' అనిపించింది. నేను హైదరాబాద్ రెడ్డి కాలేజీలో ఇంటర్ చదివేటప్పుడు మొదటిసారి ఇంగ్లిష్ మీడియంలో చదివిన వాళ్లను చూశాను. వాళ్లు చూడ్డానికి మాలాగే మామూలు మనుషుల్లాగే ఉన్నారు గానీ, మహా టెక్కు ఉండేది. తెలుగు మీడియంలో చదివేవాళ్లను పురుగుల్లాగా చూసేవారు. అది చూసి మా క్లాసులో ఉన్న రజనీ పద్మకుమారి అనే అమ్మాయి.. "మనం వీళ్లను దెబ్బ కొట్టాలంటే ఇంగ్లిష్‌తోబాటు మిగతా సబ్జెక్ట్స్‌లో వాళ్లకంటే ఎక్కువ మార్కులు తెచ్చుకోవాలోయ్! అప్పుడే వాళ్ల పొగరు అణుగుతుంది" అనేది. ఆ పిలుపు మేరకు నిజంగానే క్వార్టర్లీ ఎగ్జామ్స్‌లో నేను, అనిత అనే అమ్మాయి టాపర్స్‌గా వచ్చాం. అప్పట్లో మార్కులెక్కువ వేసేవారు కారు. కానీ, ఇంగ్లిష్‌లో నాకు 92 మార్కులొచ్చాయి. మా ఇంగ్లిష్ లెక్చరర్ రత్నాకరం మేడమ్ చాలాబాగా పాఠాలు చెప్పేవారు. మొత్తానికి ఇంగ్లిష్ మీడియం వాళు కొంచెం తగ్గారు. ఆ తరువాత కొన్నేళ్లకు బ్యాంకులో చేరాకే నేను ఇంగ్లిష్ బాగా నేర్చుకున్నాను. నేర్చుకోవడమే కాదు.. కొత్తవాళ్లకి, జూనియర్స్‌కి ట్రయినింగ్ క్లాసులు కూడా తీసుకోగలిగాను. అందుకు మా బ్యాంకుకు ఎప్పుడూ రుణపడి ఉంటాను.

# బెళగావి దోవ చూపుతుందా?



ఎన్నికలొచ్చినప్పుడల్లా భంగపాటు రివాజైన కాంగ్రెస్‌కు ఈసారి ఢిల్లీ ఎన్నికలకు రెండు నెలల ముందే అవమానం ఎదురైంది. 'ఇండియా' కూటమి నుంచి ఆ పార్టీని తక్షణం సాగనంపాలని ఆప్ పిలుపునివ్వటం వర్తమాన రాజకీయాల్లో కాంగ్రెస్ దయనీయస్థితిని వెల్లడిస్తోంది. వాస్తవానికి పార్టీ అధ్యక్ష హోదాలో గాంధీ మహాత్ముడు బెల్గాం (ప్రస్తుతం బెళగావి) కాంగ్రెస్ సమావేశాలకు అధ్యక్షత వహించి వందేళ్లు పూర్తవుతున్న సందర్భంగా గురువారంనాడు రెండురోజుల శత వార్షిక వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సీడబ్ల్యూసీ విస్తృత స్థాయి సమావేశాలు జరుగుతున్నాయి. సైద్ధాంతిక వైరుధ్యాలతో పరస్పరం కలహించుకునే పక్షాలు ఒక దరి చేరి కూటమిగా చెప్పుకున్నంత మాత్రాన అవి కలిసి కాపురం చేస్తాయన్న నమ్మకం ఎవరికీ ఉండదు. అందువల్లేఇండియా కూటమికి ప్రారంభంలోనే పగుళ్లొచ్చాయి. కూటమిలో ఉంటానుగానీ బెంగాల్ వరకూ ఎవరికీ ఒక్కటంటే ఒక్క సీటివ్వనని తొలుతే తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తెగేసి చెప్పారు. అనంతరకాలంలో ఆమె దూరం జరిగారు. ఢిల్లీ వరకూ ఆప్ సైతం ఇంచుమించు అదే వైఖరి తీసుకుంది. పార్లమెంటు ఎన్నికల్లో పొత్తుకు అంగీకరించినా ఈ ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరి పోరుకు వెళ్తామన్నది. ఆప్, కాంగ్రెస్ పార్టీలు రెండూ అభ్యర్థుల ఎంపికలో తలమునకలయ్యాయి. ఈలోగా ఆప్‌పై రాజకీయంగా పైచేయి సాధించటం కోసం కాంగ్రెస్ విరుచుకుపడుతోంది. తాము గెలిస్తే మహిళా సమ్మాన్ పేరుతో ఇప్పటికే ఇస్తున్న రూ. 1,000ని రూ. 2,100కు పెంచుతామని ఆప్ వాగ్దానం చేయడాన్ని కాంగ్రెస్ ప్రధానంగా తప్పుబడుతోంది. ఆప్ ఇస్తున్న సంక్షేమ హామీలు ప్రజలను మోసగించడమేనని, ఇది శిక్షార్హమైన నేరమని ఆ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌పై, ముఖ్యమంత్రి అతిశిపై కాంగ్రెస్ కేసులు పెట్టింది. ఆయన్ను జాతి వ్యతిరేకిగా అభివర్ణించింది. ఆప్ వైఫల్యాలపై శ్వేతపత్రం కూడా విడుదల చేసింది. ఇటీవల జరిగిన హరియాణా అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్, ఆప్ విడివిడిగా పోటీ చేసినా ఇంతగా వైషమ్యాలు లేవు. బెళగావి సమావేశాల్లో కాంగ్రెస్ కార్యాచరణ ప్రణాళిక ఖరారు చేయాలని పార్టీ భావిస్తోంది. అయితే దేనిపైనా తనకంటూ స్పష్టమైన వైఖరి లేకుండా గాలివాటుకు కొట్టుకుపోయే విధానాలను అవలంబించినంత కాలమూ ఇలాంటి కార్యాచరణలు ఎంతవరకూ సత్ఫలితాలిస్తాయన్నది సందేహమే. ఆర్నెల్లక్రితం జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో పొత్తుపెట్టుకున్న ఆప్‌పై ఇప్పుడు జరగబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం హఠాత్తుగా స్వరం మార్చి విమర్శలు లంకించుకోవటం వెనకున్న అంత రార్థాన్ని జనం గ్రహించలేరని కాంగ్రెస్ భావిస్తున్నదా అన్న సందేహం వస్తుంది. ఢిల్లీని వరసగా మూడు దఫాలు పాలించిన కాంగ్రెస్ పార్టీ అక్కడ తనకెదురవుతున్న చేదు అనుభవాలకు కారణ మేమిటో లోతైన అధ్యయనం చేస్తే ఎంతో కొంత ఫలితం ఉంటుంది. దానికి బదులు బీజేపీ మాదిరే ఆప్‌పై విమర్శలు చేస్తే చాలన్నట్టు కాంగ్రెస్ పోకడ ఉంది. మూడు దశాబ్దాల క్రితం ఢిల్లీ కాంగ్రెస్ హెచ్‌కేఎల్ భగత్, జగదీష్ టైట్లర్ గ్రూపులుగా విడిపోయి అంతర్గత కలహాలతో సతమతమవుతున్న తరుణంలో దాదాపు బయటి వ్యక్తిగా ముద్రపడిన షీలా దీక్షిత్‌కు ఢిల్లీ పీసీసీ చీఫ్ పదవి అప్పగించారు. ఆ తర్వాతే అక్కడ కాంగ్రెస్ గట్టెక్కింది. ఇప్పుడు ఆ మాదిరి వ్యూహం ఉన్నట్టు కనబడదు. ఈసారి మౌలికస్థాయిలో పార్టీ పునర్నిర్మాణానికి నడుం బిగించామని, ఢిల్లీలో తమకు మంచిస్పందన ఉన్నదని కాంగ్రెస్ నేతలు చెప్పుకుంటున్నారు. అదే నిజమైతే బస్తీలు ఎదుర్కొంటున్న సమస్యలపై, ముఖ్యంగా కాలుష్యంపై ఆ పార్టీ దృష్టి సారించాలి. పార్టీ అంతర్గత నిర్మాణం చక్క దిద్దుకోవాలి. కానీ జరుగుతున్నది వేరు. గత లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఈ పొరపాటే చేసింది. ఆ ఎన్నికల్లో ఆప్%-%కాంగ్రెస్ పొత్తు మెరుగైన ఫలితాలనిస్తుందని అందరూ భావించారు. కానీ అప్పటి పీసీసీ అధ్యక్షుడు అరవింద్ సింగ్ లవ్‌లీతోసహా కీలక నేతలు పార్టీ విజయావకాశాలను దెబ్బ తీశారన్నది విశ్లేషకుల అంచనా. అరవింద్ సింగ్ ఇప్పుడు బీజేపీలో చేరారు. పేరుకు ఇండియా కూటమికి నేతృత్వం వహిస్తున్నా భాగస్వామ్య పక్షాల నుంచి కాంగ్రెస్‌కు సూటిపోటి మాటలు తప్పడం లేదు. ఇప్పటికే సమాజ్‌వాదీ పార్టీ, ఆర్‌జేడీ, ఎన్సీపీ, నేషనల్ కాన్ఫరెన్స్ తదితర పక్షాలు కాంగ్రెస్ సామర్థ్యంపై సందేహం వ్యక్తం చేస్తున్నాయి. వీరితో ఆప్ సైతం గొంతు కలపటం కాంగ్రెస్ దయనీయ స్థితిని తెలియజేస్తున్నాయి. కార్యాచరణ మాట అటుంచి ముందు మిత్రులతో కలిసి ప్రయాణించలేని పరిస్థితులు ఎందుకేర్పడ్డాయో ఆత్మవిమర్శ చేసుకో వాల్సిన అవసరం కనబడుతోంది. క విపక్షంగా ఎటూ సమస్యలు వచ్చిపడుతుంటాయి. కానీ తెచ్చిపెట్టుకుంటున్న సమస్యలు కోకొల్లలని ఆ పార్టీ గ్రహించలేకపోతున్నది. ఎంతసేపూ పార్టీ వైఫల్యాలకు స్థానికంగా ఉండే నేతలను వేలెత్తి చూపటం మినహా తమ వ్యవహార శైలి ఎలాఉంటున్నదన్న స్పృహ అగ్ర నాయకత్వానికి కరువైంది. స్థానికంగా పార్టీని బలోపేతం చేస్తున్న వారిని అనుమానదృక్కులతో చూడటం, చురుగ్గా పనిచేస్తున్నవారికి వ్యతిరేకంగా ముఠాలను ప్రోత్సహించటం, విశ్వాసపాత్రులనుకున్న నాయకులకే అంతా కట్టబెట్టడం ఇంకా తగ్గలేదు. హరియాణాలో ఓటమికి ఇలాంటి పోకడలు కూడా కారణం. ఇప్పుడు ఢిల్లీ పార్టీలో ఉన్న అంతర్గత లోటుపాట్లను సవరించి బలోపేతం చేయటంపై దృష్టి సారించక ఆప్‌పై ఆరోపణతో కాలక్షేపం చేయటం కాంగ్రెస్ బలహీనతను సూచిస్తుంది. బెళగావిలోనైనా ఆ పార్టీకి జ్ఞానోదయమవుతుందా?


# ఈ మార్పు మంచికేనా?!

విద్య-సమాజం విడదీయలేనివి. అవి ఏకకాలంలో పరస్పరాశ్రితాలు, పరస్పర ప్రభావితాలు కూడా. ఒక సమాజంలో పిల్లలకు అందే విద్య ఆ సమాజ స్థాయికి ప్రతిబింబంగా ఉంటుంది. క్రమేపీ ఆ సమాజాన్ని మెరుగుపరుస్తుంది. తిరిగి ఆ ప్రభావంతో విద్య ఉచ్ఛస్థితికి వెళ్తుంటుంది. అందువల్లే సమాజ స్థితిగతుల అధ్యయనం ఆధారంగా విద్యావిధాన నిర్ణయాలుండాలంటారు. పాఠశాల విద్యలో ప్రస్తుతం అమలవుతున్న 'నో డిటెన్షన్' విధానాన్ని కేంద్రం రద్దు చేయటంపై లోతైన చర్చే సాగుతోంది. కేంద్రీయ విద్యాలయాలూ, నవోదయా విద్యాలయాలూ, సైనిక్ స్కూళ్లతోపాటు కేంద్రం నడిపే మరో 3,000 పాఠశాలల్లో తక్షణం ఈ విధానం అమల్లోకొచ్చింది. పర్యవసానంగా ఇకపై అయిదు, ఎనిమిది తరగతుల వార్షిక పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించలేనివారికి రెండు నెలల్లో పరీక్షలు నిర్వహిస్తారు. రెండోసారి కూడా ఫెయిలైతే వారు తిరిగి అవే తరగతులు చదవాలి. వాస్తవానికి ఈ విధానం రద్దు కోసం 2019లోనే విద్యాహక్కు చట్టాన్ని కేంద్రం సవరించింది. విద్య ఉమ్మడి జాబితాలో ఉన్నది కనుక రద్దు నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు వదిలేసింది. అప్పట్లో 16 రాష్ట్రాలూ, 2 కేంద్రపాలిత ప్రాంతాలూ కేంద్ర విధానానికి అంగీకారం తెలిపాయి. కానీ ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ వంటి కొన్ని రాష్ట్రాలు మాత్రం వ్యతిరేకించాయి. నిర్ణయం తీసుకున్న అయిదేళ్ల తర్వాత తాజాగా నోటిఫికేషన్ వెలువడింది. 'నో డిటెన్షన్' విధానంపై అనుకూల వాదనలు ఎన్ని వున్నాయో, ప్రతికూల వాదనలు కూడా అంతకు మించే ఉన్నాయి. అనుకూల వాదనలు తీసిపారేయదగ్గవి కాదు. ఈ విధానంవల్ల డ్రాపౌట్ల శాతం గణనీయంగా తగ్గిందని, ఉత్తీర్ణత సాధించలేమన్న భయాన్ని విడనాడటంవల్ల పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెంపొందుతున్నదని, అందరూ తమను చిన్నచూపు చూస్తారన్న ఆందోళన తగ్గిందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఒక విద్యార్థిని ఫెయిల్ చేసినంత మాత్రాన నైపుణ్యం పెరుగుతుందన్న గ్యారెంటీ ఏమీ లేదని, పైగా తనతో చదివినవారంతా పై తరగతులకు పోవటంవల్ల ఆత్మ న్యూనతకు లోనై, ఒత్తిడి పెరిగి విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉన్నదని కూడా 'నో డిటెన్షన్' సమర్థకులు చెబుతున్నారు. విద్యాహక్కు చట్టం 'నో డిటెన్షన్' విధానం పెట్టి ఊరుకోలేదు. అందులోని 29(2)(హెచ్) నిబంధన విద్యాబోధన తీరుతెన్నులనూ, పిల్లల అధ్యయన నైపుణ్యాలనూ మెరుగుపరిచేందుకు సమగ్ర, నిరంతర మూల్యాంకన(సీసీఈ) విధానం ఉండాలని సూచిస్తోంది. సంప్రదాయ పరీక్ష విధానానికి బదులుగా నిర్దేశించిన ఈ విధానం ఆచరణలో ఎలా అమలవుతున్నదో ఎవరైనా పరిశీలించారా? ఇది సక్రమంగా అమలైతే ఎప్పటికప్పుడు పిల్లల గ్రాహకశక్తిని అంచనా వేసి చదువుల్లో వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవటానికి అవకాశం ఉండేది. కానీ ఉపాధ్యాయులకు అప్పజెప్పే ఇతరేతర పనులవల్ల కావొచ్చు... వారిలోని అలసత్వం వల్ల కావొచ్చు%-% పిల్లలపై శ్రద్ధ తగ్గిందన్నది 'నో డిటెన్షన్' విధానం రద్దు అనుకూలుర మాట. 'ఎలాగైనా' ఉత్తీర్ణులమవుతామన్న ధైర్యంతో పిల్లలు చదవటం లేదని, అలాంటివారి విషయంలో ఉపాధ్యాయులు కూడా నిర్లిప్తంగా ఉండిపోతున్నారని,



ఇందువల్ల ఇతర పిల్లలపై కూడా ఆ ప్రభావంపడి మొత్తంగా విద్యా ప్రమాణాలు పడిపోతున్నాయని వారి వాదన. చాలా రాష్ట్రాల్లో పాలకులు పాఠశాల విద్యపై సమగ్ర దృష్టి సారించటం లేదు. ఈ విషయంలో కేరళ తర్వాత ఢిల్లీ చెప్పుకోదగ్గ ప్రగతి సాధించింది. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో ఆంధ్ర ప్రదేశ్‌లో విద్యారంగ ప్రక్షాళన ఒక యజ్ఞంలాగే నడిచింది. ఒకపక్క సకల సదుపాయాలతో పాఠశాల భవనాలను తీర్చిదిద్దటంతోపాటు పిల్లల చదువులను మెరుగుపరిచేందుకు వీలుగా తరగతి గదుల్లో ఎన్నో బోధనోపకరణాలు ప్రవేశపెట్టారు. విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేశారు. విద్యాబోధనపై ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ ఇప్పించారు. సీబీఎస్ఈ, ఐబీ సిలబస్‌ల అమలుకు అంకురార్పణ చేశారు. ఈ తరహా సిలబస్‌లు ప్రవేశపెట్టిన ధీరూభాయ్ అంబానీ ఇంటర్నేషనల్ స్కూల్ వంటివి ట్యూషన్ ఫీజు కింద రూ. 14 లక్షల నుంచి రూ. 20 లక్షల వరకూ వసూలు చేస్తున్నాయని ఈమధ్య మీడియా కథనాలు వెల్లడించాయి. ప్రభుత్వాలు పాఠశాల విద్యను నిరంతరం పర్యవేక్షించి తగినంతమంది టీచర్లను నియమిస్తే, సదుపాయాలు మెరుగుపరిస్తే, ప్రామాణికమైన సిలబస్‌లు ప్రవేశపెడితే పిల్లల నైపుణ్యాలు పెరుగు తాయి. ప్రైవేటు విద్యలో ఎల్‌కేజీ నుంచే పిల్లల్లో పోటీ తత్వాన్ని పెంచే అనారోగ్యకర విధానాలు అమలవుతున్నాయి. కాన్సెప్ట్ స్కూళ్లు ఈ పోటీని మరింత పెంచాయి. 'పిండికొద్దీ రొట్టె' అన్నట్టు డబ్బు పారేస్తే తమ పిల్లలు అమాంతం ఎదుగుతారన్న భ్రమల్లో తల్లిదండ్రులున్నారు. మరి సర్కారీ బడుల్లో పిల్లల్ని చదివిస్తున్న పేద తల్లిదండ్రులు ఏం కావాలి... వారి పిల్లలకు మెరుగైన విద్య ఎలా అందాలి? గోరుచుట్టుపై రోకటి పోటులా ఇప్పుడున్న 'నో డిటెన్షన్' విధానం రద్దయితే పేద పిల్లలు ఎప్పటికి మెరుగుపడాలి? ఎదిగాక ఏం చేయాలి? కేంద్రం ఏ విధానం అమలు చేయదల్చుకున్నా దానికి ముందు బావురుమంటున్న ప్రభుత్వ బడులను ఉద్ధరించాలి. అక్కడి పిల్లలకు కడుపునిండా తిండి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే బోధన ఉంటున్నాయో లేదో గమనించాలి. ఉపాధ్యాయుల నైపుణ్యాలను ఎప్పటికప్పుడు పెంపొందించాలి. వారిని బోధనకే పరిమితం చేయాలి. 'నాణ్యత అనేది యాదృచ్ఛికంగా ఊడిపడదు. అది నిరంతరం కొనసాగే వేనవేల బౌద్ధిక చర్యల సమాహారం' అన్నారు ప్రముఖ శాస్త్రవేత్త ఐన్‌స్టీన్. పాలకులు దాన్ని గుర్తెరగాలి.

# హసీనా అప్పగింత సాధ్యమేనా?



బంగ్లాదేశ్‌లో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడినప్పటినుంచీ మన దేశానికి తలెత్తుతున్న దౌత్య సమస్య లకు తాజాగా మరొకటి వచ్చిచేరింది. గత ఆగస్టు నుంచీ భారత్‌లో ఆశ్రయం పొందుతున్న తమ మాజీ ప్రధాని షేక్ హసీనాను అప్పగించాలని సోమవారం బంగ్లా విదేశాంగ శాఖ దౌత్య సందేశం పంపింది. హసీనా అవినీతి పాలనను వ్యతిరేకిస్తూ విద్యార్థుల నాయకత్వంలో జనాగ్రహం వెల్లువెత్తి ఆమె ఆ దేశం నుంచి నిష్క్రమించారు. నోబెల్ శాంతి బహుమతి గ్రహీత మహమ్మద్ యూనస్ నాయకత్వంలో తాత్కాలిక ప్రభుత్వం వచ్చినప్పటినుంచీ మైనారిటీలకూ, హసీనా హయాంలో బాధ్యతలు నిర్వర్తించిన నేతలకూ, ఉన్నతాధికారులకూ గడ్డు పరిస్థితులు ఏర్పడ్డాయి. దాడులూ, దౌర్జన్యాలూ, నిర్బంధాలూ తప్పడం లేదు. ఆఖరికి న్యాయమూర్తుల్ని సైతం వెంటాడుతున్నారు. భయోత్పాతంలో ముంచెత్తుతున్నారు. చాలామంది అజ్ఞాతంలోకి పోయారు. దీన్నంతటినీ ఆపాలనీ, మైనారిటీలకు రక్షణ కల్పించాలనీ మన దేశం ఇప్పటికే బంగ్లా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. కానీ కక్షపూరిత చర్యలు ఎక్కడా తగ్గిన దాఖలా లేదు. పైగా భారత మీడియా ఉన్నవీ లేనివీ కల్పించి తప్పుడు ప్రచారం చేస్తున్నదని అక్కడి ప్రభుత్వం ఆరోపిస్తోంది. అంతేకాదు... దానికి సమాంతరంగా అంతా బాగానే ఉన్నట్టు చూపించే ప్రయత్నం చేస్తోంది. 'న్యూయార్క్ టైమ్స్'లో వచ్చిన కథనమే ఇందుకు ఉదాహరణ. విద్యార్థి బృందాలు దేశాభివృద్ధికి, అవినీతి అంతానికి ప్రణాళికలు వేస్తున్నట్టు ఆ కథనం సారాంశం. మైనారిటీలు సురక్షితంగా ఉన్నట్టు ఆ వర్గాలతోనే చెప్పించారు. నోబెల్ శాంతి బహుమతి పొందిన యూనస్ పాలన తీరుతెన్నులు గమనిస్తే పరిస్థి తులు ఆయన నియంత్రణలో ఉన్నట్టు కనబడదు. మైనారిటీల సంగతలావుంచి అసలు ముస్లిం మహిళలకే ఇబ్బందులు తప్పడం లేదు. మత ఛాందసవాదులు రంగంలోకి దిగి బురఖా ధరించని బాలికలనూ, మహిళలనూ నడిరోడ్లపై పంచాయతీలు పెట్టి హింసిస్తున్న వీడియోలు సామాజిక మాధ్యమాల్లో దర్శనమిచ్చాయి. హసీనా ఏలుబడిలో అవినీతి పెరిగిందనటంలో సందేహం లేదు. పదవి కాపాడుకొనేందుకు ఎన్నికల ప్రక్రియను ఏమార్చారన్న ఆరోపణల్లో కూడా నిజం వుంది. కానీ దానికి విరుగుడు ఈ అరాచకమా?!ప్రభుత్వాలను కూలదోసిన సందర్భాల్లో పాలకులు పరారీ కావటం, వేరేచోట ఆశ్రయం పొందటం అసాధారణమేమీ కాదు. హసీనా ఢిల్లీకి ఆదరా బాదరాగా వచ్చినా ఇక్కడినుంచి లండన్ వెళ్లాలని ప్రయత్నించారు. కానీ బ్రిటన్ ఆమె వినతిని తోసిపుచ్చింది. బంగ్లాలో హఠాత్తుగా బయ ల్దేరిన ఉద్యమానికి అమెరికా ఆశీస్సులున్నాయని ఆరోపణలొచ్చిన నేపథ్యంలో బ్రిటన్ ఆమె వినతిని తిరస్కరించటంలో వింతేమీ లేదు. కానీ ఆమెను అప్పగించాలని కోరిన వెంటనే మన ప్రభుత్వం అందుకు అంగీకరించటం సాధ్యమేనా? చట్టబద్ధ పాలన ఆనవాళ్లు లేవు సరికదా... ఎడాపెడా కక్షపూరిత విధానాలు అమలవుతున్నప్పుడు కోరిన వెంటనే ఒక మాజీ అధినేతను అప్ప గిస్తారని బంగ్లా ఎలా అనుకుంది? ఉగ్రవాదుల ఆటకట్టించేందుకు వీలుగా రెండు దేశాలూ 2013లో నేరస్తుల అప్పగింత ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. తగిన సాక్ష్యాధారాలు అందజేశాకే నేరస్తుల్ని అప్పగించాలని ఉన్న నిబంధనను కాస్తా వారెంటు జారీ అయితే చాలు అప్పగించవచ్చని సవరిస్తూ 2016లో ఆ ఒప్పందాన్ని సరళం చేశారు. కానీ తనపై పెట్టిన కేసులు న్యాయసమ్మతమైనవి కాదని, అందువల్ల అప్పగింత వినతిని తిరస్కరించాలని హసీనా మన ప్రభుత్వాన్ని కోరుకోవచ్చు. రాజ కీయ కారణాలతో అప్పగించాలని కోరితే తిరస్కరించొచ్చని ఒప్పందంలోని నిబంధనలే చెబుతున్నాయి. సంక్లిష్టమైన ఈ ప్రక్రియంతా పూర్తికావటానికి సుదీర్ఘకాలం పడుతుంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో హసీనా విషయంలో అక్కడి న్యాయవ్యవస్థ నిష్పక్షపాతంగా, స్వేచ్ఛగా వ్యవహరిస్తుందన్న విశ్వాసం తమకు లేదని మన ప్రభుత్వం చెప్పే అవకాశం కూడా ఉంది. ఒకవేళ మన దేశం అందుకు సంసిద్ధత చూపినా హసీనా మన కోర్టుల్ని ఆశ్రయించి ఉపశమనం పొందుతారు. బ్రిటన్‌తో మనకు నేరస్తుల అప్పగింత ఒప్పందం ఉన్నప్పటికీ రుణాలు తీసుకుని బ్యాంకులను వేలాది కోట్ల రూపాయల మేర మోసగించి పరారైన వ్యాపారవేత్త విజయ్ మాల్యా వంటివారిని రప్పించటం అసాధ్యమవుతున్నది. మన దేశంలో ఉగ్రవాద ఘటనలకు పాల్పడి పరారీలో ఉన్న నేరగాళ్లను పట్టి అప్పగించటానికి కొన్ని యూరప్ దేశాలు నిరాకరిస్తున్నాయి. మన న్యాయవ్యవస్థ, జైళ్లు ప్రామాణికంగా లేవన్న కారణాలు చూపుతున్నాయి. అసలు తన ప్రస్థానం ఏ విధంగా కొనసాగించదల్చుకున్నదో బంగ్లాదేశ్ నిర్ధారించుకోవాలి. ఆ దేశ ఆవిర్భావానికి మూలకారణమైన 'బెంగాలీ భావన'కు తూట్లు పొడిచే ప్రయత్నం జరుగుతోంది. బంగ్లా విముక్తిని తాము గుర్తించబోమని చెప్పే ఘనులు తయారవుతున్నారు. అడుగడుగునా మత ఛాందసుల ప్రాబల్యం కొట్టొచ్చినట్టు కనబడుతోంది. మన దేశంతో సంబంధాల పునరుద్ధరణకు నిర్మాణాత్మకమైన చర్యలు తీసుకొనేందుకు బంగ్లా ఇంతవరకూ సిద్ధపడలేదు. పైగా పాకిస్తాన్‌తో అంటకాగేందుకు ఉత్సాహపడుతోంది. 53 యేళ్ల క్రితం ఒక దేశంగా ఆవిర్భవించటానికి ముందు పాక్ సైనిక పాలకులు తమను ఎంత దారుణంగా అణచేశారో ఈ తరం మరిచిపోయి ఉండొచ్చు. 30 లక్షలమందికి పైగా ప్రజల బలిదానాలతో ఏర్పడిన దేశం కళ్లముందు కుప్పకూలుతుంటే నిశ్చేష్టులై ఉండిపోవటం విషాదకరం. అత్యంత విషమ పరిస్థితుల్లో కూడా ఎంతో అప్రమత్తతతో, వివేకంతో వ్యవహరించిన శ్రీలంక పౌరులను ఆదర్శంగా తీసుకుంటేనే దేశానికి మెరుగైన భవిష్యత్తు సాధ్యమవుతుందని బంగ్లా ప్రజలు తెలుసుకోవాలి.

# పారదర్శకతకు పాతర




కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) వ్యవహారశైలిపై, దేశ వ్యాప్తంగా ఎన్నికల ప్రక్రియపై అనేక అనుమానాలు తలెత్తుతున్న వేళ... అవి మరింత పెరిగే ప్రమాదం తాజాగా తలెత్తింది. ఎన్నికల నిర్వహణ నిబంధనల్ని మారుస్తున్నట్టు కేంద్ర సర్కార్ శుక్రవారం ప్రకటించింది. నిబంధనల్లో సరికొత్త సవరణ వల్ల ఇకపై ఎన్నికలకు సంబంధించిన అన్ని పత్రాలనూ పరిశీలించే అవకాశం ప్రజలకు ఉండదు. సీసీ టీవీ, వెబ్‌కాస్టింగ్ ఫుటేజ్, అభ్యర్థుల వీడియో రికార్డింగుల లాంటి ఎలక్ట్రానిక్ డాక్యుమెంట్లు ఇకపై అందుబాటులో ఉండవు. అదేమంటే, అలాంటివన్నిటినీ ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంచితే వాటిని దుర్వినియోగం చేస్తారనీ, అసలు ఓటరు భద్రతకే ప్రమాదకరమనీ పాలక వర్గాల వాదన. సోషల్ మీడియా యుగంలో, పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరిన ఓటర్ల దృశ్యాలు విస్తృతంగా అందుబాటులో ఉన్న ఈ రోజుల్లో అది వట్టి డొల్ల వాదనే. ఎన్నికల నిబంధనల్లో మార్పుపై దేశ వ్యాప్తంగా అనుమానాలు, ఆందోళనలు వ్యక్తమవుతున్నది అందుకే!"ఎన్నికకు సంబంధించిన మిగిలిన అన్ని పత్రాలనూ ప్రజాక్షేత్రంలో పరిశీలించేందుకు వీలుండాలి" అని 1961 నాటి ఎన్నికల నిర్వహణ నిబంధనల్లోని రూల్ 93(2)(ఎ) చెబుతోంది. దానికే ఇప్పుడు సవరణ చేశారు. ఈసీ సిఫార్సు మేరకు, కేంద్ర న్యాయశాఖ ఈ మార్పును నోటిఫై చేసింది. దాంతో, ఇప్పుడిక నిబంధనల్లో ప్రత్యేకంగా పేర్కొన్న పత్రాలను మాత్రమే జనం పరిశీలించవచ్చన్న మాట. అంతేకాదు... ఎన్నికల పత్రాలన్నిటినీ కోరినవారికి ఇవ్వాలంటూ ఈసీని ఇక కోర్టులు ఆదేశించడానికి వీలుండదు. చిత్రమేమంటే, ఇటీవలి హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఓ పోలింగ్ కేంద్రంలో పోలైన ఓట్లకు సంబంధించిన పత్రాల కాపీలు, సెక్యూరిటీ కెమెరాలోని ఫుటేజ్, వీడియోలను ఓ పిటిషనర్‌కు అందించాల్సిందిగా పంజాబ్ %-% హర్యానా హైకోర్ట్ సరిగ్గా ఈ నెల 9వ తేదీనే ఆదేశాలిచ్చింది. అక్టోబర్ నాటి ఎన్నికల్లో అభ్యర్థి కాదు గనక సదరు పిటిషనర్ ఆ పత్రాలు కోరరాదని ఈసీ వాదించింది. హైకోర్ట్ మాత్రం అభ్యర్థికైతే ఉచితంగా, ఇతరులకైతే రుసుముపై పత్రాలివ్వాలన్న పిటిషనర్ వాదనతో ఏకీభవించింది. కోర్టు ఆదేశాన్ని తప్పక పాటించాల్సిన పరిస్థితి. కానీ, తద్భిన్నంగా ఎన్నికల సంఘం నిబంధనల్ని సవరించడం సహజంగానే చర్చనీయాంశమవుతోంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఎలక్టోరల్ బాండ్ల పథకం రాజ్యాంగ విరుద్ధమని ప్రకటిస్తున్నప్పుడే, సామాన్య ఓటర్లకున్న తిరుగులేని సమాచార హక్కును సుప్రీమ్ కోర్ట్ నొక్కి వక్కాణించింది. రాజకీయ పార్టీలకు విరాళాలిచ్చే వ్యక్తుల, సంస్థల వివరాలు తెలుసుకొనే హక్కు ప్రజలకుందని తేల్చి చెప్పింది. వివాదాస్పద బాండ్ల పథకాన్ని సమర్థించిన సర్కారుకు అది ఎదురుదెబ్బ. నిజానికి, ఎన్నికల ప్రక్రియ పారదర్శకత, నిజాయతీలో రాజీకి తావు లేదని దేశ సర్వోన్నత న్యాయస్థానం అప్పుడే స్పష్టం చేసినట్టయింది. అయినా సరే, ప్రభుత్వం చెవికెక్కించుకోకుండా ఇప్పుడు ఈసీ సిఫార్సు పేరు చెబుతూ, నిబంధనల సవరణకు దిగడం ప్రజాస్వామ్యవాదులకు దిగ్భ్రాంతి కలిగించే విషయం. ఓటర్లే స్వయంగా తమ ఫోటోలు, వీడియోలను సోషల్ మీడియా సాక్షిగా పంచుకుంటున్న రోజుల్లో సీసీ టీవీ దృశ్యాల పట్ల ఈసీ ఇంత హంగామా ఎందుకు చేస్తోందో అంతుపట్టదు. సీసీ టీవీ ఫుటేజ్ అందుబాటులో ఉంటే కృత్రిమ మేధతో దుర్వినియోగం చేసే ముప్పుందన్న ఈసీ వాదన కొంత నిజమైనా, డిజిటల్ యుగంలో అన్ని వీడియోలపై నిషేధం పెడతామా? సవాలుకు అది పరిష్కారం కాదు కదా!ఎన్నికల సంఘం సారథ్యంలో నిఖర్సుగా సాగాల్సిన ఎన్నికల ప్రక్రియ తాలూకు నైతిక నిష్ఠ శరవేగంగా హరించుకుపోతోందంటూ ప్రతిపక్షాలు అసలే గొంతు చించుకుంటున్న సమయంలో నిబంధనల్లో ఈ కొత్త సవరణలు చేయ డాన్ని ఏ రకంగా అర్థం చేసుకోవాలి? ఎన్నికల రికార్డులనూ, డేటాను ప్రజాక్షేత్రానికి దూరంగా ఉంచాలన్న జ్ఞానోదయం హఠాత్తుగా పాలకులకూ, ఈసీకీ ఎందుకు కలిగినట్టు? జనం దృష్టి నుంచి ఏం దాచాలని చూస్తున్నారు? ప్రతిపక్షాలనే కాదు... పౌరులనూ వేధిస్తున్న ప్రశ్నలివి. పైగా విస్తృత స్థాయి చర్చ జరగకుండానే చేపట్టిన ఈ తొందరపాటు చర్య ఎన్నికల ప్రక్రియపై మరిన్ని అనుమానాలు పెంచేలా పరిణమిస్తుంది. ప్రజాస్వామ్య దేశంలో అది మరింత విషాదం. వాస్తవానికి భిన్న భౌగోళిక పరిస్థితులు, భాషలు, సంస్కృతులు, సమస్యలున్న సువిశాల దేశంలో అతి పెద్ద ప్రజాస్వామ్య ప్రక్రియగా ఇన్నేళ్ళుగా విజయవంతంగా ఎన్నికలను నిర్వహిస్తూ రావడం గొప్పే. అందుకు మన రాజ్యాంగం ఏర్పరచిన సుస్థిర వ్యవస్థనూ, గత దశాబ్దాల్లో ఈసీ పాత్రనూ తప్పక ప్రశంసించాల్సిందే. కానీ ఏ ఎన్నికల ప్రక్రియకైనా పారదర్శకత ప్రాణాధారం. ప్రజాస్వామ్యం పరిఢవిల్లడానికీ అదే కీలకం. తీరా ఆ పారదర్శకతే ఇప్పుడు రానురానూ తగ్గుతూ పోతుంటే ఏమనాలి? ప్రపంచంలోని అతి పెద్ద ప్రజాస్వామ్యంగా గొప్పలు చెప్పుకొనే మనం ఎటువైపు ప్రయాణిస్తున్నట్టు? అందులోనూ ఆంధ్రప్రదేశ్, హర్యానా సహా అనేక చోట్ల ఎన్నికల్లో ఈవీఎంలపై, వీవీప్యాట్లపై నీలినీడలు కమ్ముకున్న ప్రస్తుత పరిస్థితుల్లో... ఈ తరహా కొత్త నిబంధనతో పాలకులు ఏ రకమైన సూచన ఇవ్వదలిచినట్టు? ఎన్నికల ప్రక్రియ పట్ల విశ్వాసం పాదుకొనాలంటే, ఈ సరికొత్త నిబంధనల మార్పును పునఃపరిశీలించాలి. స్వతంత్రంగా సాగాల్సిన ఈసీ పాలకుల చేతిలో మరబొమ్మగా మారిపోతున్నట్టు విమర్శలు పెల్లుబుకుతున్న సందర్భంలో అది అత్యవసరం.

# దేశం పాడిన గాయకుడు



కిశోర్ కుమార్ మీద సంజయ్ గాంధీ కినుక వహించాడు. 'ఇరవై సూత్రాల పథకం' ప్రచారం కోసం దూరదర్శన్ లో మొదలెట్టిన 'గీతోం భరీ షామ్'లో పాడమని కిశోర్‌ని సంజయ్ గాంధీ ఆదేశించాడు. డబ్బులు లేకుండా కిశోర్ పాడడు. ఆదేశిస్తే అసలు పాడడు. దాంతో కిశోర్ గొంతుకు రేడియోలో తాళం పడింది. సినిమాల్లో పాడిస్తే ఏం గొడవోనని నిర్మాతలు వెనక్కి తగ్గారు. 'ఆరాధన' సూపర్ హిట్ తర్వాత కిశోర్‌కు వచ్చిన తిప్పలు ఇవి. అప్పుడు కొంతమంది రఫీ దగ్గరకు వచ్చి 'కిశోర్‌కు శాస్తి జరిగింది. ఈ కాలాన్ని ఉపయోగించుకోండి' అన్నారు. రఫీ ఏం మాట్లాడలేదు. ఢిల్లీ వెళ్లి సంజయ్‌ను కలిశాడు. 'మీరు కిశోర్ మీద బ్యాన్ ఎత్తేయండి. అందుకు బదులుగా ఒకటి కాదు పది ప్రోగ్రామ్‌లు చేసిస్తాను' అన్నాడు. ఆ వెంటనే నౌషాద్‌ను వెంటబెట్టుకుని దూరదర్శన్‌లో ప్రోగ్రామ్ ఇచ్చాడు. కిశోర్ బ్యాన్ పోయింది.పత్రికలు కూడా కిలాడీవి. రాజేష్ ఖన్నా స్టార్‌డమ్‌తో కిశోర్ గొంతు గిరాకీలోకి రాగానే 'రఫీ పని అయిపోయింది' అని రాయడం మొదలెట్టారు. రికార్డింగులు లేక రఫీ గోళ్లు గిల్లుకుంటున్నాడని రాశారు. కిశోర్ తైనాతీలు ఇవన్నీ తెచ్చి కిశోర్‌కి చూపించారు. కిశోర్ సంతోషించాడా? ప్రెస్‌మీట్ పెట్టి 'ఇలాంటి వెధవ రాతలు మానండి. ఆయనంటే నాకు చాలా గౌరవం. మీరు ఎవర్ని గెలిపించి ఎవర్ని ఓడిస్తారు?' అన్నాడు. ఈ ఇద్దరిని కొంతమంది ఫలానా మతం అనుకుంటారు. ఈ ఇద్దరు మాత్రం ఈ దేశవాసులు. రామ్, రహీమ్‌ల సన్మతి ఎరిగినవారు.రంజాను మాసంలో రికార్డింగుకు వచ్చి 'హుక్కే మే ధువా' (హుక్కా పొగ) అనే పదం చూసి పాడనన్నాడు రఫీ ఉపవాసానికి భంగమని. మతం అంటే అంత నిష్ఠ. సాటి మతం పట్ల? అంతే నిష్ఠ. 'మన్ తర్‌పత్ హరి దర్శన్ కో ఆజ్'.... 'బైజూ బావరా'లో రఫీ పాడితే కన్నీరు ఆగదు వినేవారికి. ఆ కాలంలో అనేక ఆలయాల్లో ఇది ప్రభాతగీతం. దీనిని పాడింది, రాసింది, స్వరం కట్టింది... రఫీ, షకీల్ బదాయునీ, నౌషాద్. 'నా గొంతు రొటీన్ అవుతోంది. నాకు భజనలు పాడాలని ఉంది' అని రఫీ వస్తే ఖయ్యాం ఆ కోరిక మన్నించి భజనలు పాడించి అపురూపమైన రికార్డు విడుదల చేశాడు. 'రఫీ గొంతులో దేవుడు ఉన్నాడు' అని అందరూ అనేవారే. ఆ దేవుడు అల్లాయా, ఈశ్వరుడా వెతకడం అల్పుల పని. 1950%-%70ల మధ్య మన దేశ సినీ సంగీతం దాదాపు అన్ని భాషల్లో స్వర్ణయుగం చూసింది. సినిమా %-% దేశవాసులను కలిపే కొత్త మతం అయ్యింది. కళాకారులు వినోద ఉల్లాసాలకే కాదు సామ రస్య, సౌభ్రాతృత్వాలకు ప్రవక్తలుగా మారారు. దేశ విభజన చేదు నుంచి జనాన్ని బయట పడేయడానికి గుర్తెరిగి బాధ్యతగా నడుచుకున్నవారే అందరూ! 'తూ హిందు బనేగా నా ముసల్మాన్ బనేగా ఇన్‌సాన్ కీ ఔలాద్ హై ఔలాద్ బనేగా'... (నువ్వు హిందువువి కావద్దు, ముసల్మానువి కావద్దు, మనిషిగా పుట్టినందున మనిషిగా మిగులు) అని సాహిర్ రాయగా రఫీ పాడి చిరస్మరణీయం చేశాడు. మదన్ మోహన్ ట్యూన్ చేసిన 'కర్‌చలే హమ్ ఫిదా'... రఫీ పాడితే నేటికీ సరిహద్దు సైనికులకు తేజోగీతమే. గాంధీజీని బలిగొన్నారన్న వార్త తెలియగానే సంగీత దర్శకులు హన్స్‌లాల్%-%భగత్‌రామ్, గీతకర్త రాజేంద్ర కిషన్ కలిసి ఆయనకు నివాళిగా 'సునో సునో అయ్ దునియావాలో బాపు కీ ఏ అమర్ కహానీ' రూపొందిస్తే ఇంకెవరు పాడతారు రఫీ తప్ప! బాపు పాదాల ఎదుట పారిజాతాల కుప్ప గదా ఈ పాట.సరళత్వము, తీయదనము, స్వచ్ఛత... వీటిని ప్రదర్శించడం ద్వారా ముప్పై ఏళ్ల పాటు పాడి కోట్ల మంది అభిమానులను పొందిన అమృత గాయకుడు రఫీ. 'సుహానీ రాత్ ఢల్ చుకీ, 'చౌద్‌వీ కా చాంద్ హెూ', 'బహారో ఫూల్ బర్సావో', 'ఓ దునియా కే రఖ్‌వాలే', 'ఖోయా ఖోయా చాంద్', 'దీవానా హువా బాదల్', 'క్యా హువా తేరా వాదా'... ఈ పాటలకు అంతూ పొంతూ ఉందా? కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు... ఏ ప్రాంతమో ఏ భాషో... అందరూ రఫీ అభిమానులు. రోజువారీ పనిలో, కాయకష్టంలో, సేద తీరే వేళ, వేడుకల్లో రఫీ.. రఫీ... రఫీ! కూతురిని అత్తారింటికి సాగనంపేటప్పుడు ప్రతి తండ్రి తలుచుకుని ఉద్వేగాశ్రువులు రాల్చే పాట 'బాబుల్ కి దువాయే లేతీ జా'... షంషాద్ బేగం, గీతాదత్, లతా, ఆశా... అందరూ రఫీకి జోడీలే. దిలీప్ కుమార్, దేవ్ ఆనంద్, షమ్మీ కపూర్, అమితాబ్... అందరూ అభినయకర్తలే. రఫీ పాడటంతో సగం నటన. మిగిలిన సగమే వీరు చేయాల్సి వచ్చేది. 55 ఏళ్లకు మరణించాడు రఫీ. రేపటి డిసెంబర్ 24కు శత జయంతి. అయినా ఇన్నాళ్లకూ కాసింత కూడా మరపునకురాని సుర గాయకుడు. పాటనూ, ప్రేమనూ పంచి అందరి చేత 'రఫీ సాబ్' అనిపించుకున్నవాడు. ఆయన మృతదేహం ఆస్పత్రిలో ఉంటే 'భూపిందర్ సింగ్ %-% రఫీ తమ్ముడు' అని సంతకం పెట్టి ఇంటికి చేర్చిన గాయకుడు భూపిందర్‌ది ఏ మతం? చనిపోయిన అన్న రఫీది ఏ మతం? ఆ రోజు ఆకాశం నుంచి ఆగని వర్షం. ఇసుక వేస్తే రాలని జనం. గాంధీ గారు మరణించినప్పుడు ఇంత జనం వచ్చారట.

# నాలుక రంగు ఇలా ఉంటే ఆ జబ్బులుండటం ఖాయం!



బాక్టీరియా సాధారణంగా నోటిలో నాలుకపై కనిపిస్తుంది. ఎందుకంటే అవి ఎల్లప్పుడూ తేమగా ఉంటాయి. అందువల్ల, అనేక ఆరోగ్య సమస్యలను నివారించడానికి మీ నోరు నాలుకను శుభ్రంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. దంతక్షయం చిగుళ్ల వ్యాధికి కారణమయ్యే బాక్టీరియా నాలుకపై కనిపిస్తాయి. మీరు మీ నాలుకను శుభ్రం చేసినప్పుడు, బ్యాక్టీరియా తొలగిపోతుంది. అందువల్ల, దంతక్షయం చిగుళ్ల వ్యాధిని తగ్గించడానికి వాటి వల్ల కలిగే దుర్వాసనను నివారించడానికి ఆరోగ్యకరమైన నాలుకను కలిగి ఉండటం ముఖ్యం. ఇది కాకుండా, నాలుకపై విషపదార్థాలు పేరుకుపోతాయి. కాబట్టి, రోజూ నాలుకను శుభ్రం చేసుకోవడం వల్ల శరీరం నుండి విషపదార్థాలు తొలగిపోతాయి. మీ శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి మీరు సమతుల ఆహారం తీసుకోవాలి మీ నోటిని శుభ్రంగా ఉంచుకోవాలి. ఎందుకంటే దంతాలు ఆహారాన్ని నమలడానికి తినడానికి మనకు సహాయపడతాయి, అయితే నాలుక ఆహారాన్ని రుచి చూడటానికి మనకు సహాయపడుతుంది. నాలుక లేకుండా దేనినీ రుచి చూడటం అసాధ్యం. అయితే, నాలుక యొక్క విధి మనం తినే ఆహారాన్ని రుచి చూడటం మాత్రమే కాదు. మన ఆరోగ్య సమస్యల గురించి చెప్పే శక్తి కూడా నాలుకకు ఉంది. అందుకే మీరు డాక్టర్ దగ్గరకు వెళ్ళినప్పుడు, వారు చేసే మొదటి పని మీ నాలుకను పరీక్షించడం. ఎందుకంటే మీ నాలుక రంగు మీరు ఎలాంటి ఆరోగ్య సమస్యను ఎదుర్కొంటున్నారో చెబుతుంది. ఉదాహరణకు, ఎరుపు రంగు నాలుక విటమిన్ లేదా ఇనుము లోపాన్ని సూచిస్తుంది, పసుపు రంగు నాలుక ఇన్ఫెక్షన్ లేదా పేలవమైన పరిశుభ్రతను సూచిస్తుంది నీలం రంగు నాలుక ఆక్సిజన్ లేకపోవడాన్ని సూచిస్తుంది. నాలుక శుభ్రంగా లేకపోతే అది కడుపు ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది. మీ నాలుక నల్లగా ఉండి, దానిపై తెల్లని మచ్చలు ఉంటే, అది మీ జీర్ణవ్యవస్థ చెడిపోయిందనడానికి సంకేతం. నాలుక చాలా మృదువుగా ఉంటే అది ఇనుము లోపానికి సంకేతం. మీరు రక్తహీనతతో బాధపడుతున్నారని ఇది సూచిస్తుంది. కొన్నిసార్లు ఈ లక్షణాలు విటమిన్ లోపం వల్ల కలుగుతాయి. అలాంటి సందర్భాలలో, తగినంత పోషకాలు విటమిన్లు తీసుకోవాలి.

## ప్రతి రోజూ పాలకూర తింటున్నారా?



ఆకు కూరల్లో ఎక్కువగా వినిపించే పేరు పాలకూర..ఇది అద్భుతమైన ఆకుకూర. ఐరన్, మెగ్నీషియం ,పొటాషియం వంటి ముఖ్యమైన ఖనిజాలు సమృద్ధిగా నిండివున్న పాలకూరలో మరెన్నో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. రెగ్యులర్‌గా పాలకూర తినడం వలన ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పాలకూర తినటం వల్ల ఎనర్జీ పెరుగుతుంది. కండరాల పనితీరు మెరుగవుతుంది. రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. గుండె, కళ్ళకు కూడా ఎంతో మేలు చేస్తుంది.పాలకూరలో ఫోలేట్ సమృద్ధిగా ఉంటుంది. దీని వలన కణాల పెరుగుదల మెరుగవుతుంది,ఐచీూా సంశ్లేషణకు అవసరమైన దీ విటమిన్ ఇందులో సమృద్ధిగా ఉంటుంది. తక్కువ కేలరీలు, అధిక పోషక విలువలు కలిగి ఉండటంతో పాలకూర ఆరోగ్య ప్రయోజనాలకు నిలయంగా పిలుస్తారు. పాలకూరలో విటమిన్ కె, ఎ, ఫోలేట్, ఐరన్, క్యాల్షియం, మెగ్నీషియం పుష్కలంగా లభిస్తాయి. ఇవి ఎముకలను దృఢంగా చేస్తాయి.. విటమిన్ ఎ రోగనిరోధక శక్తిని పెంచి జబ్బుల బారిన పడకుండా రక్షిస్తుంది. ఫోలేట్ గర్భవతులకు, శిశువుల అభివృద్ధికి అవసరం. రక్తహీనతను నివారించడానికి సహాయపడుతుంది. పాలకూరలో ఫైబర్ పుష్కలంగా ఉండటంతో జీర్ణక్రియ మెరుగుపడుతుంది. మలబద్ధకం వంటి సమస్యలు తగ్గుతాయి. పాలకూరలోని ల్యూటిన్ మరియు జియాక్సంతిన్ వలన మాక్యులర్ డీజెనరేషన్, కంటిశుక్లం వంటి కంటిం సంబంధిత సమస్యలు తగ్గుతాయి. పాలకూరలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది శరీర రోగ నిరోధక శక్తిని పెంచి, పిల్లలు తరచుగా అనారోగ్యం బారిన పడకుండా కాపాడుతుంది. పాలకూరలోని ఆక్సీకరణ నిరోధకాలు కొన్ని రకాల క్యాన్సర్ల నుంచి రక్షించడానికి సహాయపడతాయి. పాలకూరలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తహీనతను నివారిస్తుంది. పాలకూరలో లుటీన్, జియాక్సంతిన్ వంటి యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. దీని వలన వయస్సు సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. పాలకూరలోని పోషకాలు రక్తపోటును నియంత్రించి గుండెకు మేలు చేస్తుంది. శరీరంలో పేరుకుపోయిన చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది.

## ప్రోటీన్ తక్కువైతే శరీరానికి ఎలాంటి సమస్యలు వస్తాయి!



ప్రోటీన్ మన శరీరానికి అత్యవసరమైన పోషక పదార్థం. ఇది కండరాల పెరుగుదల, శక్తి ఉత్పత్తి, రోగనిరోధక వ్యవస్థను బలంగా ఉంచేందుకు సహాయపడుతుంది. ప్రోటీన్ తక్కువగా ఉంటే అలసట, జుట్టు రాలడం, చర్మ సమస్యలు, కండరాల బలహీనత వంటి సమస్యలు వస్తాయి. సరైన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా ఈ లోపాన్ని తగ్గించుకోవచ్చు. ప్రోటీన్ మన శరీరానికి అత్యంత అవసరమైన పోషక పదార్థాలలో ఒకటి. ఇది కండరాల నిర్మాణానికి, శక్తిని అందించడానికి, ఆరోగ్యాన్ని కాపాడటానికి సహాయపడుతుంది. శరీరంలో ప్రోటీన్ తక్కువగా ఉంటే అనేక రకాల ఆరోగ్య సమస్యలు వస్తాయి. ఇప్పుడు ప్రోటీన్ లోపం వల్ల కలిగే ప్రధాన సమస్యల గురించి తెలుసుకుందాం. ప్రోటీన్ తక్కువగా ఉన్నప్పుడు శరీరానికి తగిన శక్తి అందదు. దీని కారణంగా రోజంతా నీరసంగా అనిపించవచ్చు. చిన్న చిన్న పనులు చేసినా త్వరగా అలసిపోతారు. ముఖ్యంగా శారీరక శ్రమ ఎక్కువగా చేసే వారికి ప్రోటీన్ లోపం వల్ల తక్కువ శక్తి అందుతుందని గుర్తించవచ్చు. ప్రోటీన్ శరీర కణాల నిర్మాణంలో కీలకపాత్ర పోషిస్తుంది. ఇది తక్కువగా ఉంటే జుట్టు రాలిపోవడం జరుగుతుంది. అలాగే చర్మం మృదువుగా కాక పొడిబారినట్లు అనిపించవచ్చు. చర్మంలో ఉత్పత్తి అయ్యే కొలాజన్ స్థాయి తగ్గిపోవడం వల్ల చర్మం మెరుపును కోల్పోయి ఆరోగ్యంగా కనిపించదు. ప్రోటీన్ లోపం వల్ల గోళ్ల ఆరోగ్యంపైనా ప్రభావం పడుతుంది. గోళ్లు సులభంగా విరిగిపోతాయి. కొందరికి గోళ్లపై చిన్న చిట్లింపులు, నరుగు, లేదా అసమాన పెరుగుదల కనిపించొచ్చు. కండరాల పెరుగుదలకు ప్రోటీన్ అనేది చాలా ముఖ్యమైన పోషక పదార్థం. ప్రోటీన్ తక్కువగా ఉన్నప్పుడు కండరాలు బలహీనమై నొప్పులు పెరుగుతాయి. శరీర దృఢత తగ్గిపోవడం వల్ల మామూలుగా ఉండే పనులు కూడా కష్టంగా అనిపించవచ్చు. ముఖ్యంగా వయసు పెరిగే కొద్దీ కండరాల నష్టం ఎక్కువగా ఉండే అవకాశం ఉంటుంది. శరీరంలో గాయాలు త్వరగా మానడానికి ప్రోటీన్ అవసరం. ప్రోటీన్ తక్కువగా ఉంటే కణాలు త్వరగా పునరుద్ధరించబడవు. చిన్న గాయాలు కూడా త్వరగా మానకుండా ఎక్కువ రోజులు పట్టొచ్చు. ప్రోటీన్ రోగనిరోధక వ్యవస్థను బలంగా ఉంచేందుకు సహాయపడుతుంది.



## గుమ్మడి గింజలు ఎక్కువగా తింటే డేంజరా?

గుమ్మడి గింజలు ఆరోగ్యానికి చాలా మంచిది. కానీ, ఎక్కువగా తింటే నష్టాలు తప్పవని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. గుమ్మడి గింజలు పుష్కలమైన పోషకాలతో నిండి ఉంటాయి. కానీ అతిగా తినడం వల్ల కొన్ని అనారోగ్య సమస్యలు తప్పవంటున్నారు. రోజుకు ఎన్ని గుమ్మడికాయ గింజలు తినొచ్చు తెలుసుకున్నారా..? అమెరికన్ హార్ట్ అసోసియేషన్ ప్రకారం.. రోజుకు ఒక ఔన్స్ (సుమారు పావు కప్పు లేదా 28 నుండి 30 గ్రాములు) మోతాదులో మాత్రమే తినమని సిఫార్సు చేస్తుంది. ఇంతకు మించకూడదని గుర్తుంచుకోండి, ఎందుకంటే అలా చేయడం వల్ల వివిధ ఆరోగ్య సమస్యలు వస్తాయి. గుమ్మడి గింజలలో ఫ్యాటీ ఆయిల్స్ ఉంటాయి. ఇవి జీర్ణ సమస్యలకు కారణం కావచ్చు. ఈ గింజలను ఎక్కువ పరిమాణంలో తీసుకుంటే కడుపు నొప్పికి దారితీస్తుంది. వాటిలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఎక్కువగా తినడం వల్ల ఉబ్బరం, గ్యాస్ వస్తుంది. వాటిలో కొవ్వు నూనెలు కూడా ఉంటాయి. గుమ్మడి గింజలు ఎక్కువ మోతాదులో తింటే తుమ్ములు, గొంతు నొప్పి, దగ్గు, తలనొప్పి వస్తాయని నిపుణులు చెబుతున్నారు. గుమ్మడి గింజల్లో క్యాలరీలు ఎక్కువ కాబట్టి ఎక్కువగా తింటే బరువు పెరిగే అవకాశం ఉంది. తక్కువ రక్తపోటు ఉన్నవాళ్లు గుమ్మడి గింజలు తినకుండా ఉండటం మంచిది. ఎందుకంటే అవి రక్తపోటును తగ్గిస్తాయి. కొందరిలో అలెర్జీ కూడా ఉంటుంది. చర్మంపై దద్దుర్లు, తామర ఇతర చర్మ సమస్యలు కూడా తలెత్తే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి వీటిని తినేటప్పుడు జాగ్రత్తగా ఉండటం ముఖ్యం. గుమ్మడి విత్తనాలు అతిగా తినటం వల్ల త్వరగా బరువు పెరిగే అవకాశం ఉంటుంది. ఎందుకంటే.. ఈ విత్తనాలు కేలరీలతో నిండి ఉంటాయి. అధికంగా తింటే అవి బరువు పెరగడానికి కారణమవుతాయి. కాబట్టి, అవసరమైన మోతాదు కంటే ఎక్కువ తినకుండా చూసుకోండి. మీకు ఇప్పటికే రక్తపోటు (హైపోటెన్షన్) ఉంటే, గుమ్మడికాయ గింజలకు వీడ్కోలు చెప్పండి. ఎందుకంటే అవి ప్రకృతిలో యాంటీఆక్సిడెంట్లు, రక్తపోటును తగ్గించేలా చేస్తాయి. అలాగే, ఏవైనా ఆరోగ్య సమస్యలను నివారించడానికి సూచించిన పరిమాణానికి కట్టుబడి ఉండండి.

## దిగొచ్చిన బంగారం తులంపై రూ.1,400 తగ్గిన ధర



బంగారం ధరలు భారీగా తగ్గాయి. ఆభరణాల వర్తకులు, స్టాకిస్టులు అమ్మకాలకు మొగ్గుచూపడంతో పుత్తడి ధర మళ్లీ 80 వేల దిగువకు పడిపోయింది. దీనికి తోడు అంతర్జాతీయ మార్కెట్లో అతి విలువైన లోహాలకు డిమాండ్ పడిపోవడంతో శుక్రవారం ఒకేరోజు తులం పుత్తడి రూ.1,400 తగ్గి రూ.79,500కి దిగొచ్చింది. అంతకుముందు రోజు ఇది రూ.80,900గా ఉన్నది. ఇటు హైదరాబాద్‌లోనూ 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల బంగారం ధర రూ.600 తగ్గి రూ.78,870కి దిగిరాగా, 22 క్యారెట్ ధర రూ.550 తగ్గి రూ.72,300కి దిగొచ్చింది.

**భారీగా తగ్గిన వెండి...**

వెండి ధరలు భారీగా తగ్గాయి. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి డిమాండ్ పడిపోవడంతో కిలో రూ.4,200 తగ్గి రూ.92, 800గా నమోదైంది. హైదరాబాద్‌లోనూ రూ. 3,000 తగ్గి రూ.1,01,000గా నమోదైంది.

## సాయి లైఫ్ ఐపీవో అదుర్స్




సాయి లైఫ్ సైన్సెస్ ఐపీవోకి పెట్టుబడిదారుల నుంచి విశేష స్పందన లభించింది. కంపెనీ జారీ చేసిన షేర్ల కంటే 10 రెట్లు అధిక బిడ్డింగ్‌లు వచ్చాయి. రిటైల్ ఇన్వెస్టర్లు ఎగబడి కొనుగోళ్లు జరిపారు. 3,88,29,848 షేర్లకుగాను 39,85,59, 690 షేర్ల బిడ్డింగ్ దాఖలయ్యాయి. వీటిలో క్వాలిఫైడ్ ఇనిస్టిట్యూషనల్ బయ్యర్ల కోసం జారీ చేసిన షేర్లకు 31 రెట్లు అధికంగా బిడ్డింగ్‌లు రాగా, నాన్-ఇనిస్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల 4.92 రెట్లు, రిటైల్ ఇండివిజల్ ఇన్వెస్టర్లు 1.37 రెట్లు అధిక బిడ్డింగ్‌లు వచ్చాయి. షేరు ధరల శ్రేణి రూ.522-549గా నిర్ణయించింది. ప్రమోటర్లు, ఇన్వెస్టర్ షేరుహోల్డర్లు, ఇతర షేరు హోల్డర్లకు చెందిన 3.82 కోట్ల ఈక్విటీ షేర్లను ఆఫర్ ఫర్ సేల్ రూట్‌లో విక్రయించడం ద్వారా రూ.2,092 కోట్లు నిధులను సమీకరించనున్న సంస్థ..తాజా ఈక్విటీ షేర్ల జారీ చేయడంతో మరో రూ.950 కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నది.

## మొబిక్విక్ ఐపీఓకు అనూహ్య స్పందన 119 రెట్లు బిడ్లు దాఖలు




ప్రముఖ ఫిన్ టెక్ కంపెనీ మొబిక్విక్ ఐపీఓ 119.38 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. మూడు రోజుల పాటు జరిగిన సబ్‌స్క్రిప్షన్‌లో ఇన్వెస్టర్లు భారీగా పాల్గొన్నారు. బుధవారం నుంచి ప్రారంభమైన ఐపీఓ ద్వారా రూ.572 కోట్ల నిధులు సేకరించాలని మొబిక్విక్ లక్ష్యంగా పెట్టుకుంది. 1,18,71,696 షేర్లకు గాను 1,41.72,65,686 బిడ్లు దాఖలయ్యాయని ఎన్ఎస్ఈ గణాంకాలు చెబుతున్నాయి. రిటైల్ ఇన్‌డివిడ్యుయల్ ఇన్వెస్టర్లు (ఆర్ఐఐ) 134.67 రెట్లు సబ్ స్క్రిప్షన్లు దాఖలు చేస్తే, క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల నుంచి 119.50 రెట్ల బిడ్లు దాఖలయ్యాయి. నాన్ %-% ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు 10.8.95 రెట్లు సబ్ స్క్రిప్షన్లు సమర్పించారు. అంతకు ముందు మంగళవారం యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి మొబిక్విక్ సంస్థకు రూ.257 కోట్ల నిధులు లభించాయి. మొబిక్విక్ ఐపీఓలో సంస్థ షేర్ విలువ రూ.265-272గా ఖరారు చేసింది. తాజాగా ఈక్విటీ షేర్లు జారీ చేయడం ద్వారా రూ.572 కోట్ల నిధులు సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్న మొబిక్విక్ ఐపీఓకు వెళ్లడం రెండోసారి. గతంలో 2021 జూలైలో ఐపీఓకు వెళ్లాలని నిర్ణయించుకున్నా, అననుకూల మార్కెట్ పరిస్థితుల వల్ల వెనక్కు తగ్గింది. 2021 జూలైలో రూ.1,900 కోట్ల నిధుల సేకరణ లక్ష్యంతో ఐపీఓ ప్రతిపాదనలు సమర్పించినా, గత జనవరిలో సెబీకి సమర్పించిన డ్రాఫ్ట్ ముసాయిదా ప్రకారం రూ.700 కోట్ల నుంచి రూ.572 కోట్లకు కుదించింది. బిపిన్ ప్రీత్ సింగ్, ఉపాసన టకూలు మొబిక్విక్ యాప్ స్థాపించారు. డిజిటల్ క్రెడిట్‌లో ఫైనాన్సియల్ ప్రొడక్ట్స్, ఇన్వెస్ట్ మెంట్స్, ఇన్సూరెన్స్ రంగాల్లో మొబిక్విక్ సేవలందిస్తోంది. మొబిక్విక్ ఐపీఓ లీడ్ మేనేజర్లుగా ఎస్బీఐ క్యాపిటల్ మార్కెట్స్, డీఏఎం క్యాపిటల్ అడ్వైజర్స్ వ్యవహరించాయి. త్వరలో బీఎస్ఈ, ఎన్ఎస్ఈల్లో మొబిక్విక్ షేర్లు లిస్ట్ అవుతాయి.

## ట్రిలియన్ డాలర్ల ఎకానమీయే లక్ష్యం: మంత్రి శ్రీధర్‌బాబు



రానున్న పదేండ్లలో తెలంగాణను ట్రిలియన్ డాలర్ల (రూ. 84 లక్షల కోట్లు) ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ప్రకటించారు. ఏఐ, సెమీ కండక్టర్ల ఉత్పత్తి, క్వాంటమ్ కంప్యూటింగ్ రంగాలు ఈ అసాధారణ ఆర్థిక వ్యవస్థకు చోదక శక్తులుగా మారనున్నాయని విశ్లేషించారు. ఏఐలో దిగ్గజ కంపెనీ ఫెనామ్ శుక్రవారం హైటెక్‌సిటీలో నిర్వహించిన 'ఐయామ్ ఫెనామ్ ఇండియా' సదస్సు ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ద్వారా భవిష్యత్‌లో నిపుణులైన మానవ వనరులను అందిస్తామని మంత్రి వెల్లడించారు.

# -1,207 నుంచి 0924 వరకు

### తీవ్ర ఒడిదొడుకుల్లో దేశీయ స్టాక్ మార్కెట్లు
### లాభనష్టాల మధ్య ఊగిసలాడిన సూచీలు
### చివరకు సెన్సెక్స్ 843, నిఫ్టీ 220 పాయింట్లు వృద్ధి



దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం తీవ్ర ఒడిదొడుకులకు లోనయ్యాయి. సూచీలు లాభనష్టాల మధ్య ఊగిసలాడాయి. ఉదయం భారీగా నష్టాలు ఎదురవగా, ఆఖర్లో తేరుకుని లాభపడ్డాయి. అమ్మకాల ఒత్తిడితో బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ ఉదయం ఏకంగా 1,207.14 పాయింట్లు పడిపోయింది. అయితే ఆ తర్వాత మదుపరుల నుంచి లభించిన కొనుగోళ్ల మద్దతుతో కోలుకున్నది. ఈ క్రమంలోనే 843.16 పాయింట్లు లేదా 1.04 శాతం పుంజుకొని 82,133.12 వద్ద స్థిరపడింది. ఒకానొక దశలోనైతే 923.96 పాయింట్లు లేదా 1.13 శాతం ఎగబాకడం గమనార్హం. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ కూడా ఇంట్రా-డేలో 367.90 పాయింట్లు దిగజారింది. కానీ ఆఖర్లలో 219.60 పాయింట్లు లేదా 0.89 శాతం పెరిగి 24,768.30 వద్ద నిలిచింది.

**ఇదీ సంగతి..**

ఉదయం ఆరంభం నుంచే మెటల్, సర్వీసెస్, కమోడిటీస్, ఇండస్ట్రియల్స్ రంగాల షేర్లలో మదుపరులు లాభాల స్వీకరణకు దిగారు. టాటా స్టీల్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, బజాజ్ ఫిన్‌సర్వ్ స్టాక్స్‌ల్లో పెద్ద ఎత్తున సెల్లింగ్ ప్రెషర్ నమోదైంది. దీంతో సూచీలు ఒక్కసారిగా భారీ నష్టాల్లోకి జారుకున్నాయి. అక్టోబర్‌లో పారిశ్రామికోత్పత్తి (ఐఐపీ) వృద్ధిరేటు 3.5 శాతానికి మందగించడం ఇన్వెస్టర్లను ఒకింత ఆందోళనకు గురిచేసింది. అయితే ద్రవ్యోల్బణం గతంతో పోల్చితే శాంతించడం మార్కెట్ సెంటిమెంట్‌ను బలపర్చింది. ఆహారోత్పత్తుల ధరలు తగ్గుముఖం పట్టడంతో నవంబర్‌లో వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారిత రిటైల్ ద్రవ్యోల్బణం 5.48 శాతంగా నమోదైంది. ముఖ్యంగా రాబోయే ద్రవ్యసమీక్షల్లో ఆర్బీఐ వడ్డీరేట్లను తగ్గించడానికున్న అవకాశాలను ఇది సజీవం చేసింది. అక్టోబర్‌లో ద్రవ్యోల్బణం 6.21 శాతంగా ఉన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఎఫ్ఎంసీజీ షేర్లు ఆకట్టుకున్నాయి. టెలికం, టెక్నాలజీ, బ్యాంకింగ్, ఐటీ షేర్లూ లాభపడ్డాయి.

**అంతర్జాతీయంగా..**

ఆసియా మార్కెట్లలో జపాన్, చైనా, హాంకాంగ్ సూచీలు నష్టపోయాయి. దక్షిణ కొరియా మార్కెట్ మాత్రం లాభపడింది. బ్రెంట్ ముడి చమురు ధర బ్యారెల్ 0.54 శాతం ఎగిసి 73.77 డాలర్లు పలికింది. ఇక భారతీయ మార్కెట్ల నుంచి విదేశీ సంస్థాగత మదుపరులు తమ పెట్టుబడులను వెనక్కి తీసుకుంటూనే ఉన్నారు. గురువారం మరో రూ.3,560.01 కోట్ల పెట్టుబడుల్ని ఉపసంహరించుకున్నారు.

## మహిళల కోసం బ్యాంక్ ఆఫ్ బరోడా స్పెషల్ క్రెడిట్ కార్డు తియారాతో ఆకర్షణీయ ఆఫర్లు ఇవీ డిటెయిల్స్




బ్యాంకు ఆఫ్ బరోడా అనుబంధ బీవోబీ కార్డు లిమిటెడ్.. మహిళల కోసం ప్రత్యేకంగా తియారా క్రెడిట్ కార్డు ఆవిష్కరించింది. ఈ క్రెడిట్ కార్డుతో ట్రావెల్, డైనింగ్, లైఫ్ స్టైల్ క్యాటగిరీల్లో పలు బెనిఫిట్లతోపాటు రివార్డు పాయింట్లు లభిస్తాయి. రూపే నెట్‌వర్క్‌పై పని చేస్తుందీ క్రెడిట్ కార్డు. తియారా క్రెడిట్ కార్డు దారులకు మైంత్రా, నైకా, ఫ్లిప్ కార్ట్, లాక్మే సలోన్, అర్బన్ కంపెనీల ఓచర్లు ఉచితంగా లభిస్తాయి. వీటితోపాటు అమెజాన్ ప్రైమ్, డిస్నీ హాట్ స్టార్, గానా ప్లస్ సభ్యత్వం కూడా లభిస్తుంది. సినిమా టికెట్ల బుకింగ్ మీద డిస్కౌంట్లు అందుబాటులో ఉంటాయి. ఓచర్లు, మెంబర్ షిప్‌లు కలిపి రూ.31 వేల విలువపై బెనిఫిట్లు అందిస్తున్నట్లు బీఓబీ కార్డు లిమిటెడ్ వెల్లడించింది. జీఎస్టీతోపాటు రూ.2,499 చెల్లిస్తే ఈ కార్డు పొందొచ్చు. వార్షిక ఫీజు కూడా ఇంతే మొత్తం చెల్లించాల్సి ఉంటది. కార్డు తీసుకున్న 60 రోజుల్లో రూ.25 వేల విలువైన లావాదేవీలు జరిపితే జాయినింగ్ ఫీజు తిరిగి చెల్లిస్తారు. అలాగే ఏటా రూ.2.50 లక్షలు ఖర్చు చేస్తే వార్షిక ఫీజు కూడా రద్దు అవుతుంది.

**తియారా క్రెడిట్ కార్డుపై ఇవీ బెనిఫిట్లు..**

ట్రావెల్, డైనింగ్, ఇంటర్నేషనల్ కొనుగోళ్లపై ప్రతి రూ.100లకు 15 రివార్డు పాయింట్లు, ఇతర లావాదేవీలపై ప్రతి రూ.100లకు మూడు రివార్డు పాయింట్లు లభిస్తాయి. ప్రతి బిల్లింగ్ సైకిల్ లో రూ.500 వరకూ జరిపే యూపీఐ లావాదేవీలకే రివార్డు పాయింట్లు కేటాయిస్తారు. ప్రతి మూడు నెలల గడువులో రూ.500 విలువ గల నైకా, మైంత్రా, ఫ్లిప్‌కార్ట్ ఓచర్లు, రూ.1500 విలువ గల లాక్మే సలోన్ ఓచర్ ఉచితంగా లభిస్తుంది. ఉచితంగా అమెజాన్ ప్రైమ్, డిస్నీ ప్లస్ హాట్ స్టార్, గానా ప్లస్ వంటి ఓటీటీ వేదికల వార్షిక సబ్ స్క్రిప్షన్ లభిస్తుంది. మూడు నెలలకోసారి బుక్ మై షోలో సినిమా టికెట్ బుకింగ్ పై రూ.250 డిస్కౌంట్ అందిస్తుంది. ఏడాదిలో మూడు నెలలు స్విగ్గీ వన్ మెంబర్ షిప్ ఇస్తారు. మూడు నెలలకో రూ.250 విలువ గల బిగ్ బాస్కెట్ ఓచర్ లభిస్తుంది. వీటితోపాటు హెల్త్ ప్యాకేజీ, రూ.10 లక్షల వరకూ పర్సనల్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ పాలసీ, దేశీయ విమాన ప్రయాణాలకు అన్ లిమిటెడ్ లాంజ్ ఫెసిలిటీ, ఫ్యుయల్ సర్ చార్జి రద్దు వంటి సదుపాయాలు కల్పించారు.

## మూడు చక్రాల బుల్లికారు ఒక్కసారి రీచార్జి చేస్తే 200 కిలోమీటర్లు పరుగులే



మన దేశంలో సామాన్య, మధ్య తరగతి కుటుంబాలే ఎక్కువగా ఉంటాయి. సాధారణంగా వీరందరూ మోటారు సైకిళ్లనే వినియోగిస్తారు. కారు కొనుగోలు చేసే స్థాయికి వీరికి ఉండదు. ఈ నేపథ్యంలో బస్సులు, రైళ్లు తదితర ప్రయాణ సాధనలపై ఆధారపడతారు. ఇక అత్యవసర సమయంలో ప్రయాణానికి ఇబ్బందులు ఎదురవుతాయి. ఇలాంటి వారందరి కోసం తక్కువ ధరలో ఎలక్ట్రిక్ కారు అందుబాటులోకి వచ్చింది. స్ట్రోమ్ ఆర్3 పేరుతో విడుదలైన ఈ కారును ఒక్కసారి రీచార్జి చేస్తే సుమారు 200 కిలోమీటర్లు ప్రయాణం చేయవచ్చు. ప్రస్తుతం మన దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం బాగా పెరుగుతోంది. ఈ విభాగంలో అనేక ద్విచక్ర వాహనాలు, కార్లు విడుదల అవుతున్నాయి. అయితే ఎలక్ట్రిక్ కార్ల ధరలు కొంచె అధికంగా ఉండడంతో సామాన్య, మధ్య తరగతి ప్రజలు వాటిని కొనుగోలు చేయడానికి భయపడుతున్నారు. ఈ నేపథ్యంలో ముంబైకి చెందిన స్ట్రోమ్ మోటార్స్ అనే స్టార్టప్ కంపెనీ అత్యంత తక్కువ ధరలో ఎలక్ట్రిక్ కారును విడుదల చేసింది. స్ట్రోమ్ ఆర్3 పేరుతో విడుదల చేసిన ఈ కారుకు మూడు చక్రాలు ఉంటాయి. స్ట్రోమ్ ఆర్3 ఎలక్ట్రిక్ కారు ధర రూ.4.5 లక్షలు మాత్రమే. దీన్ని ఒక్కసారి రీచార్జి చేస్తే సుమారు 200 కిలోమీటర్ల రేంజ్ వస్తుంది. దీనిలో శక్తివంతమైన ఎలక్ట్రిక్ బ్యాటరీ, అధిక సామర్థ్యం కలిగిన మోటార్లను ఏర్పాటు చేశారు. ఈ కారుకు రెండు డోర్లు ఏర్పాటు చేశారు. మూడు చక్రాలు అమర్చారు. ఆకర్షణీయమైన డిజైన్, చిన్న బానెట్, విశాలమైన ఎయిర్ డ్యామ్, ఎల్ ఈడీ లైట్లు, డ్యూయల్ టోన్, సన్ రూఫ్ ఎంతో ఆకట్టుకుంటున్నాయి. ఎలక్ట్రిక్ కారు కొలతల విషయానికి వస్తే పొడవు 2907, వెడల్పు 1405, ఎత్తు 1572, గ్రౌండ్ క్లియరెన్స్ 185 మి.మీలుగా ఉన్నాయి. కారు మొత్తం బరువు 550 కిలోలు ఉంటుంది. దీనికి 13 అంగుళాల స్టీల్ వీల్స్ అమర్చారు. స్ట్రోమ్ ఆర్ 3 కారు ఇంకా మార్కెట్ లోకి విడుదల కాలేదు. దీనికి తుదిమెరుగులు దిద్దడంలో కంపెనీ బిజీగా ఉంది. అవన్నీ పూర్తయ్యాక, పరీక్షలు జరిపి, ఎలాంటి లోటుపాట్లు లేవని నిర్ధారణ అయిన తర్వాత కారును మార్కెట్ లోకి విడుదల చేయనున్నారు. ఈ సరికొత్త ఎలక్ట్రిక్ కారుకు ప్రజల ఆదరణ బాగుంటుందని భావిస్తున్నారు. సామాన్యులకు కూడా అందుబాటు ధరలో లభించడం, మెరుగైన రేంజ్ కారణంగా అందరికీ దీనిపై ఆసక్తి నెలకొంది. అలాగే డిజైన్ కూడా చాలా అద్భుతంగా ఉంది. మూడు చక్రాలలో చాలా అందంగా తీర్చిదిద్దారు.

## భారత్‌లో ప్రవహిస్తున్న బంగారం నది జల్లెడ పట్టినకొద్దీ స్వర్ణం! ఇప్పటికీ వీడని మిస్టరీ

భారత దేశం నదులకు పుట్టినిల్లు. నదిని మన దేశంలో నదీమ తల్లిగా పూజిస్తారు. దేశవ్యాప్తంగా నదులు, వాటి ఉపనదులతో కలిపి 400కు పైగా ప్రవహిస్తున్నాయి. ఒక్కో నదికి ఒక్కో ప్రత్యేకతతో పాటు ఓ చరిత్ర కూడా ఉంది. అటువంటి ముఖ్యమైన నదులలో స్వర్ణరేఖ నది ఒకటి. దీనినే గోల్డెన్ రివర్ అని కూడా అంటారు. ఈ నది నీళ్లే కాదు, బంగారంతో ప్రవహిస్తుందని మీకు తెలుసా..? వినడానికి ఆశ్చర్యంగా ఉన్నా ఇది నిజం. రోజూ అక్కడి ప్రజలు బంగారం కోసం వెతుకుతారు. ఆ కథేంటో ఇక్కడ తెలుసుకుందాం. గోల్డెన్ రివర్.. స్వర్ణరేఖ నది.. జార?ండ్ రాజధాని రాంచీకి సమీపంలో పుట్టి.. జార?ండ్‌లో ప్రవహిస్తుంది. ఈ నది ఇక్కడ నివసించే స్థానిక ప్రజలకు ముఖ్యమైన ఆదాయ వనరు. ఇక్కడి ప్రజలు ప్రతిరోజూ నది ఒడ్డుకు వెళ్లి నీటిని ఫిల్టర్ చేసి బంగారం సేకరించుకుంటారు. స్వర్ణ రేఖ నది మూలం జార?ండ్ రాజధాని రాంచీ నుండి 16 కి.మీ. దూరంగా ఉంది. ఈ నది జార?ండ్‌లో పుట్టి పశ్చిమ బెంగాల్, ఒడిశా మీదుగా ప్రవహించి బంగాళాఖాతంలో కలుస్తుంది. ఈ నదికి ఉన్న మరో ప్రత్యేకత ఏమిటంటే,



జార?ండ్ నుండి ప్రవహించిన ఈ నది మరే ఇతర నదిలో కలవకుండా నేరుగా బంగాళాఖాతంలో కలుస్తుంది. ఈ నది మొత్తం పొడవు 474 కిలోమీటర్ల దూరం ప్రయాణించి ఒరిస్సా దగ్గర బంగాళాఖాతంలో కలుస్తుంది. వందేళ్ల తర్వాత కూడా ఈ నదిలో బంగారం ఎందుకు ప్రవహిస్తుందో శాస్త్రవేత్తలు గుర్తించలేకపోయారు. ఈ నదిలోని బంగారం ఎక్కడి నుండి వస్తుందనేది మిస్టరీగానే మిగిలిందని చెబుతున్నారు. ఈ నది రాళ్లల్లోంచి ప్రవహిస్తుందని, అందుకే బంగారు రేణువులు అందులోకి వస్తాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అయితే, దీనిపై ఇంకా ఎలాంటి ధృవీకరణ లేదు.

## టాటా కార్లు కొనడానికి నెల మాత్రమే సమయం వచ్చే నెల నుంచి భారీగా ధరల బాదుడు



టాటా మోటార్స్ ఇటీవల తన కంపెనీ కార్ల ధరలను పెంచుతున్నట్లు ప్రకటించింది. ఈ ధరల పెంపు జనవరి 2025 నుంచి అమల్లోకి వస్తాయి. టాటా కంపెనీకు సంబంధించిన ఎస్‌యూవీలు, ఎలక్ట్రిక్ వాహనాలు, ఇతర మోడళ్లకు వర్తిస్తుంది. వేరియంట్, మోడల్ ఆధారంగా 3 శాతం వరకు పెరుగుతుంది. పెరుగుతున్న ఇన్‌పుట్ ఖర్చులు, ద్రవ్యోల్బణం కారణంగా ధరలను పెంపును ప్రకటిస్తున్నట్లు టాటా కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు. టాటా నిర్ణయంతో త్వరలోనే మారుతి సుజుకి, హ్యుందాయ్, మహీంద్రా మరిన్ని వంటి కంపెనీలు త్వరలోనే ధరలు పెంచే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు. టాటా కంపెనీకు సంబంధించి నెక్సాన్ ఈవీ, పంచ్ ఈవీ, కర్వ్ ఈవీ, టియాగో ఈవీ వంటి ప్రముఖ మోడల్స్ ధరలు పెరిగే అవకాశం ఉంది. దీంతో ఈవీ ప్రియులు వీలైనంత త్వరగా కార్లను కొనుగోలు చేసుకోవాలని మార్కెట్ నిపుణులు సూచిస్తున్నారు. ఈవీలకు పెరుగుతున్న డిమాండ్ వల్ల పెరిగిన ఉత్పత్తి వ్యయం కారణంగా టాటా ఈవీ కార్ల ధరల పెంపును నిర్ణయం తీసుకుందని వివరిస్తున్నారు. టాటా మోటార్స్ నవంబర్ 2024లో కార్ల డెలివరీలో స్వల్ప వృద్ధిని నమోదు చేసింది. నవంబర్ 2024లో ఈ కంపెనీ 74,753 యూనిట్లను డెలివరీ చేసింది. గతేడాది నవంబర్‌లో 74,172 యూనిట్లను విక్రయించింది. నవంబర్ 2023లో 46,143 యూనిట్ల నుంచి ఈవీలతో సహా ప్యాసింజర్ వాహన విక్రయాలు 2% పెరుగుదలను నమోదు చేశాయి. అంటే దాదాపు మొత్తం 47,117 యూనిట్లు పెరిగాయి. నవంబర్ 2024లో 47,063 యూనిట్లు అమ్ముడయ్యాయి. గత సంవత్సరం అయితే 46,068 యూనిట్లు అమ్ముడయ్యాయి. ఇతర తయారీదారులు కూడా ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు, పెరుగుతున్న వ్యయాల కారణంగా టాటా మోటార్స్ ధరల పెంపు నిర్ణయం తీసుకుంది. మారుతి సుజుకి కంపెనీ కూడా ఇటీవల 4 శాతం వరకు పెంచుతున్నట్లు ప్రకటించింది. హ్యుందాయ్ ధరలను రూ. 25,000 వరకు పెంచాలని యోచిస్తోంది.

# పేదరాలైన సన్నీలియోన్‌కు నెలకు 1000 ప్రభుత్వ పథకం



ఓ వ్యక్తి మాజీ శృంగార నటి సన్నీ లియోన్ పేరు మీద ఖాతా తెరిచి ప్రతినెలా రూ. 1000 ప్రభుత్వం నుంచి తీసుకుంటున్నట్లు అధికారులు కనుగొన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో ఓ ఘరానా మోసం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివాహిత మహిళలకు పథకం కింద 'సన్నీ లియోన్' పేరుతో నెలకు వెయ్యి రూపాయలు ఒక వ్యక్తి ఖాతాలో జమ అవుతోందని అధికారులు కనుగొన్నారు. ఈ మోసం కాస్త ఆలస్యంగా బట్టబయలైంది. ఓ వ్యక్తి మాజీ శృంగార నటి సన్నీ లియోన్ పేరు మీద ఖాతా తెరిచి ప్రతినెలా రూ. 1000 ప్రభుత్వం నుంచి తీసుకుంటున్నట్లు అధికారులు కనుగొన్నారు. వివాహిత మహిళల కోసం ప్రభుత్వ పథకం కింద ఈ మొత్తం అతడి ఖాతాలో జమ అవుతోంది. బస్తర్ ప్రాంతంలోని తాలూర్ గ్రామంలో ఈ మోసం జరిగినట్లు సమాచారం. ఈ విషయంపై క్షుణ్ణంగా విచారణ జరిపి డబ్బుల రికవరీ కోసం బ్యాంకు ఖాతాను సీజ్ చేయాలని మహిళా శిశు అభివృద్ధి శాఖను జిల్లా కలెక్టర్ కోరారు. స్థానికంగా బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'మహతారీ వందన్ యోజన' ద్వారా వివాహిత మహిళలకు ప్రతినెలా రూ.1,000 అందజేస్తోంది. ప్రస్తుతం అసలైన లబ్ధిదారులెవరో నిర్ధారించే బాధ్యతను అధికారులు తీసుకున్నారు. అయితే ఈ కేసు యథావిధిగా రాజకీయ దుమారానికి తెరతీసింది. సన్నీలియోన్ పేదరాలా? బాలీవుడ్ లో కథానాయికగా, ఐటమ్ క్వీన్ గా ఓ వెలుగు వెలిగిన సన్నీలియోన్ ఒక్కో ప్రాజెక్టుతో కోట్లలో ఆర్జిస్తున్న సంగతి తెలిసిందే. సోషల్ మీడియాల్లో వాణిజ్య ప్రకటనల పోస్టింగుల ద్వారానే లక్షల్లో ఆర్జిస్తోంది. సౌందర్య పోషకాలైన ఉత్పత్తుల కంపెనీని స్థాపించిన సన్నీలి యోన్ ఎంటర్ ప్రెన్యూర్ గాను భారీగా ఆర్జిస్తోంది. అయితే ధనికురాలైన సన్నీలియోన్ పేరును ఉపయోగించి ప్రభుత్వ పథకాన్ని దుర్వినియోగం చేయడం తీవ్ర దుమారం రేపుతోంది.

# కియరా గేమ్ ఛేంజింగ్ లుక్ వైరల్





మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ సరసన 'గేమ్ ఛేంజర్'లో కథానాయికగా నటిస్తోంది కియరా అద్వాణీ. శంకర్ లాంటి గ్రేట్ డైరెక్టర్ సినిమాలో నటించడాన్ని గొప్ప అదృష్టంగా భావిస్తున్నట్టు వెల్లడించింది. గేమ్ ఛేంజర్ సంక్రాంతి బరిలో విడుదలకు సిద్ధమవుతున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా ప్రథమార్థం అద్భుతంగా వచ్చిందని పుష్ప దర్శకుడు సుకుమార్ ప్రశంసలు కురిపించారు. ఇక డల్లాస్ (అమెరికా)లో ప్రీరిలీజ్ ఈవెంట్లో రామ్ చరణ్ బృందం సందడి చేయగా, అందుకు సంబంధించిన ఫోటోలు వీడియోలు ఇంటర్నెట్ లో వైరల్ అయ్యాయి. ఇంతలోనే చిత్రకథానాయిక కియరా అద్వాణీ గేమ్ ఛేంజర్ ప్రచారానికి తాను సైతం అంటూ బరిలోకి దిగింది. ఇంతకుముందే గేమ్ ఛేంజర్ మొదటి పాట కోసం తెరవెనక ప్రాక్టీస్ ఎలా ఉంటుందో ఆవిష్కరించే ఓ డ్యాన్స్ వీడియోను కియరా పోస్ట్ చేసింది. కియారా డిస్నీల్యాండ్ ని తలపించే సెట్‌లో 13 రోజుల పాటు పాటను చిత్రీకరించడం ఇదే మొదటిసారి అని వెల్లడించింది. ప్రాక్టీస్ సెషన్స్ కి సంబంధించిన ఓ వీడియో క్లిప్‌ను షేర్ చేస్తూ.. కియరా ఇలా వ్యాఖ్యానించింది. గేమ్ ఛేంజర్ మొదటి షెడ్యూల్ కోసం రిహార్సల్‌లో మొదటి రోజు స్నీక్ పీక్ ఇది. ఎస్.శంకర్ సర్ అందంగా రూపొందించిన ఢోప్ పాట చిత్రీకరణతో సినిమాను ప్రారంభించాము" అని తెలిపింది. ఎప్పుడూ కొత్తదనాన్ని నేర్చుకోవడం చేసే పనికి అందం. కొత్త స్టైల్ డ్యాన్స్.. డబ్‌స్టెప్/క్లాసికల్/రోబోటిక్/హిప్ హాప్.. నృత్యాలివి. నాకు తెలిసిన అత్యుత్తమ డ్యాన్సర్‌లలో ఒకరైన %=జ%తో స్టెప్పులు వేయడం ఎల్లప్పుడూ సరదాగా ఉంటుంది" అని కియరా రాసింది. థమన్ ప్రత్యేక బీట్స్, మనీష్ మల్హోత్రా అద్భుతమైన కాస్ట్యూమ్స్... మెహక్ ఒబెరాయ్ అద్భుతమైన మేకప్ ని అందించారని కూడా కియరా వెల్లడించింది. ప్రస్తుతం గేమ్ ఛేంజర్ నుంచి కియరా ఫోటోషూట్ ఇంటర్నెట్ లో ట్రెండింగ్ గా మారింది. దీనిలో పసుపు రంగు ఛమ్కీ స్ట్రిప్ డ్రెస్ ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తోంది. ఇటీవల గేమ్ ఛేంజర్ చిత్ర నిర్మాత దిల్ రాజు పుట్టినరోజు సందర్భంగా ఆల్బమ్‌లోని నాల్గవ సింగిల్ 'ధోప్' టీజర్‌ను విడుదల చేశారు. రామ జోగయ్య శాస్త్రి ఈ పాటకు సాహిత్యం అందించగా, థమన్ మ్యూజిక్ ఇచ్చారు. గేమ్ ఛేంజర్ లో ఎస్.జే.సూర్య విలన్ గా నటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రం జనవరి 10న తెలుగు, తమిళం, హిందీ భాషల్లో విడుదల కానుంది.

## రాజా సాబ్.. ఫ్యూజులు ఎగిరిపోయే అప్డేట్..!




మారుతి మార్క్ ఎంటర్టైనర్ తో పాటు సర్ ఫ్రైజింగ్ థ్రిల్లర్ ఎలిమెంట్స్ ఈ సినిమాను ఫ్యాన్స్ అండ్ ఆడియన్స్ ని సర్ ఫ్రైజ్ చేస్తాయని తెలుస్తుంది. రెబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం చేస్తున్న రాజా సాబ్ షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తుంది. సినిమాలో ప్రభాస్ సరసన మాళవిక మోహనన్, నిధి అగర్వాల్ నటిస్తున్నారు. థమన్ మ్యూజిక్ అందిస్తున్న ఈ సినిమా థ్రిల్లర్ జోనర్ లో వస్తుంది. మారుతి మార్క్ ఎంటర్టైనర్ తో పాటు సర్ ఫ్రైజింగ్ థ్రిల్లర్ ఎలిమెంట్స్ ఈ సినిమాను ఫ్యాన్స్ అండ్ ఆడియన్స్ ని సర్ ఫ్రైజ్ చేస్తాయని తెలుస్తుంది. ఇప్పటివరకు 80 శాతం షూటింగ్ పూర్తైన ఈ సినిమా క్లైమాక్స్ షూట్ చేయాల్సి ఉంది. ఐతే ఈ ఎపిసోడ్ కోసం ఒక పెద్ద మహల్ సెట్ వేశారు. రాజా సాబ్ కోసం రాజా మహల్ ని ఏర్పాటు చేశారట. అందులోనే క్లైమాక్స్ ఎపిసోడ్స్ చేస్తారని తెలుస్తుంది. బాహుబలి తర్వాత ప్రభాస్ పాన్ ఇండియా లెవెల్ లో సినిమాలు చేస్తూ ఫ్యాన్స్ ని అలరిస్తున్నారు. ఐతే ప్రభాస్ లాంటి హీరో ఇలాంటి కథ ఎంచుకోవడం కొత్త విషయమనుకునేలా సినిమా ఉంటుందట. థ్రిల్లర్ అంశాలతో వస్తున్న ఈ సినిమా కంప్లీట్ గా ఒక కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్తుందని అంటున్నారు. మారుతి ఈ సినిమా కోసం చాలా హార్డ్ వర్క్ చేస్తున్నట్టు తెలుస్తుంది. మారుతి కూడా ఈ సినిమా తర్వాత పాన్ ఇండియా డైరెక్టర్స్ లిస్ట్ లో చేరుతాడని అంటున్నారు. మారుతి ప్రభాస్ ఫ్యాన్స్ అసలు ఏమాత్రం ఊహించని ఈ కాంబో నుంచి రాజా సాబ్ సినిమా వస్తుంది. ఈ సినిమా తప్పకుండా ఫ్యాన్స్ ని సర్ ఫ్రైజ్ చేసేలా ఉంటుందని అంటున్నారు. అంతేకాదు సినిమాలో చాలా సర్ ఫ్రైజింగ్ ఎలిమెంట్స్ ఉంటాయని వాటిని ఆడియన్స్ థియేటర్ లో ఫుల్ ఎంజాయ్ చేస్తారని చెబుతున్నారు. రాజా సాబ్ సినిమా ప్రభాస్ కెరీర్ లోనే ఒక డిఫరెంట్ అటెంప్ట్ అని అంటున్నారు. సినిమా టీజర్ కోసం రెబల్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఐతే మేకర్స్ మాత్రం రాజా సాబ్ టీజర్ ఎప్పుడొచ్చినా ఫ్యాన్స్ కి ట్రీట్ కన్ఫర్మ్ అంటున్నారు. ప్రభాస్ రాజా సాబ్ సినిమా ఏప్రిల్ 10న రిలీజ్ ఫిక్స్ చేశారు. ఐతే సినిమాకు వి.ఎఫ్.ఎక్స్ వర్క్ ఎక్కువ టైం పట్టేలా ఉందని సినిమా రిలీజ్ వాయిదా పడే ఛాన్స్ ఉందని తెలుస్తుంది. ప్రభాస్ రాదని తెలిసే ఏప్రిల్ 10న కొన్ని సినిమాలు రిలీజ్ లాక్ చేస్తునాయి.

# కాఫిర్' మూవీ రివ్యూ!



2019 జూన్ 15వ తేదీన హిందీలో 'కాఫిర్' అనే సిరీస్ 'జీ 5'లో స్ట్రీమింగ్ అయింది. 8 ఎపిసోడ్స్ గా ఈ సిరీస్ ఆడియన్స్ ను పలకరించింది. ఈ మధ్య కాలంలో సిరీస్ లు సినిమా రూపాన్ని సంతరించుకుంటున్న సంగతి తెలిసిందే. అలాగే ఈ సిరీస్ కూడా ఇప్పుడు సినిమాగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ నెల 4వ తేదీ నుంచి ఈ సినిమా 'జీ 5'లో స్ట్రీమింగ్ అవుతోంది. దియా మీర్జా - మోహిత్ రైనా ప్రధానమైన పాత్రలను పోషించిన ఈ సినిమా ఎలా ఉందనేది ప్పుడు చూద్దాం.

కథ: కైనాజ్ (దియా మీర్జా) పాకిస్థాన్ కి చెందిన యువతి. అక్కడ మధ్యతరగతి కుటుంబానికి చెందిన ఆమెకి, ఫరూక్ తో వివాహమవుతుంది. అయితే ఆమెకి సంతానం లేదనే నింద వేసి, ఆమె భర్త మరొక స్త్రీని వివాహం చేసుకుంటాడు. దాంతో ఆమె మనసు ముక్కలవుతుంది. దాంతో ఇక బ్రతకడంలో అర్థం లేదని భావించి నదిలో దూకేస్తుంది. అయితే నది ప్రవాహంలో కొట్టుకుపోతూ భారత నియంత్రణ రేఖను దాటుతుంది. సరిగ్గా ఆ సమయంలోనే ఆ నదీ తీరంలో కొంతమంది మిలిటెంట్లను ఇండియన్ ఆర్మీ పట్టుకుంటుంది. అలా వాళ్లతో పాటు తీవ్రవాది అనే ముద్రతో ఆమె కూడా జైలు జీవితాన్ని అనుభవిస్తూ ఉంటుంది. జైలు శిక్షను అనుభవిస్తున్న సమయంలోనే ఆమె ఒక ఆడపిల్లకు జన్మనిస్తుంది. ఆ పాపకు 'సెహర్' అని నామకరణ చేస్తారు. తీవ్రవాదుల దాడిలో తన తమ్ముడిని కోల్పోయిన వేదాంత్, కైనాజ్ కు విముక్తిని కలిగించాలని నిర్ణయించుకుంటాడు. ఆర్మీకి తాను దొరికినప్పుడు తనకి 15 నెలల శిక్షను మాత్రమే విధించారనీ, కానీ తాను జైల్లో ఏడేళ్లుగా మగ్గుతున్నానని కైనాజ్ చెబుతుంది. తాను గర్భవతిగా ఉన్న విషయం, తాను ప్రాణాలతో బయటపడిన తరువాతనే తెలిసిందని అంటుంది. దాంతో ఆమెన్ జైలు నుంచి విడిపించడానికి అతను గట్టిగా ప్రయత్నించడం మొదలుపెడతాడు. అప్పుడు ఆమె కొన్ని విషయాలలో తనని అబద్ధం చెప్పిందనే సంగతి వేదాంత్ కి అర్థమవుతుంది. ఆమె దాచిన ఆ విషయాలేమిటి? అందుకు గల కారణాలు ఏమిటి? అతను ఆమెకి మాత్రమే సాయం చేయాలనుకోవడానికి కారణాలు ఏమిటి? అనే అంశాలను టచ్ చేస్తూ ఈ కథ ముందుకు సాగుతుంది.

విశ్లేషణ: 'కాఫిర్' .. బాలీవుడ్ నుంచి బరిలోకి దిగిన భారీ వెబ్ సిరీస్ లలో ఒకటి. నిర్మాణ విలువల పరంగా చూసుకుంటే, ఇది బాలీవుడ్ యాక్షన్ సినిమాలకు ఎంతమాత్రం తీసిపోదు. కథకి తగిన లొకేషన్స్ విషయంలో ఎంతమాత్రం రాజీపడకుండా ముందుకు వెళ్లడం కనిపిస్తుంది. 8 ఎపిసోడ్స్ తో కూడిన సిరీస్ గా ఈ కంటెంట్ ను అందించిన సంగతి తెలిసిందే. కానీ సినిమా చూస్తుంటే ఎక్కడ నిడివిని తగ్గించారనేది తెలియకుండా జాగ్రత్తపడ్డారు.

అయితే ఒక కథను సిరీస్ గా చెప్పడం వేరు .. సినిమాగా చూపించడం వేరు. సిరీస్ ను నిదానంగా చూపించినా ఆడియన్స్ చూస్తారు. కానీ సినిమా విషయానికి వచ్చేసరికి కథనాన్ని వేగంగా పరుగులు తీయించాలి. ఈ విషయంలోనే ఈ సినిమా సెకండాఫ్ దెబ్బతిందని చెప్పాలి. కథ ఇంకా ఒక గంటసేపు ఉందనే దగ్గర నుంచి నిదానంగా నడవం మొదలుపెడుతుంది. చివరివరకూ అదే పద్ధతిని పాటిస్తూ అసహనాన్ని కలిగిస్తుంది.

పనితీరు: దర్శకుడు ప్రధానమైన పాత్రల చుట్టూ అల్లుకున్న సున్నితమైన భావోద్వేగాలను ఆవిష్కరించిన తీరు బాగుంది. అయితే అందుకు తీసుకున్న సమయం ఎక్కువగా అనిపిస్తుంది. 'ఎవరైనా కలిసి ఉండటం కోసం పోరాటం చేస్తారు .. మేం మాత్రం విడిపోవడం కోసం పోరాడినట్టయింది" అని డైలాగ్ ఈ సినిమా మొత్తంలోకి హైలైట్ అని చెప్పాలి. ప్రధానమైన పాత్రలను పోషించిన ఆర్టిస్టులంతా చాలా సహజంగా చేశారు. కథకి తగిన లొకేషన్స్ ఈ సినిమాకి ప్రధానమైన ఆకర్షణగా నిలిచాయని చెప్పాలి. రవి సింఘాల్ థీమ్ మ్యూజిక్ .. రాజు సింగ్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ఈ సినిమాకి ప్లస్ అయ్యాయని చెప్పాలి. ప్రతీక్ షా కెమెరా పనితనం ఎక్కువ మార్కులను రాబడుతుంది.

ముగింపు: నిర్మాణ విలువల పరంగా .. కథాకథనాల పరంగా .. చిత్రీకరణ పరంగా ఈ కంటెంట్ బాగుందని అనిపిస్తుంది. అయితే సిరీస్ లను సినిమాగా అందించడం వలన, కథనం విషయంలో తేడా కొట్టడం సహజంగా జరుగుతూ ఉంటుంది. అలా కథనం స్లోగా అనిపించడమే ఈ సినిమా విషయంలోను జరిగింది. ఎలాంటి అభ్యంతరకరమైన సన్నివేశాలు .. సంభాషణలు లేని ఈ సినిమాను ఫ్యామిలీతో కలిసి చూడొచ్చు.

# 'ఎక్స్'లోకి మళ్లీ ఎంట్రీ ఇచ్చిన సమంత



కొంత కాలంగా సోషల్ మీడియాలో 'ఎక్స్'కు దూరంగా ఉన్న సమంత తాజాగా తన నిర్మాణంలో వస్తున్న సినిమా ఫస్ట్ లుక్ ను ఎక్స్ లో షేర్ చేసిన వైనం సమంత మళ్లీ ఎక్స్ లోకి రావడంపై అభిమానుల సంతోషం స్టార్ హీరోయిన్ సమంతకు సోషల్ మీడియాలో విపరీతమైన ఫాలోయింగ్ ఉంది. కొంత కాలంగా సమంత ఎక్స్ (ట్విట్టర్) కు దూరంగా ఉంటోంది. ఇన్స్టా, యూట్యూబ్, ఫేస్ బుక్ లోనే యాక్టివ్ గా ఉంటోంది. తాజాగా ఎక్స్ వేదికలోకి సామ్ రీఎంట్రీ ఇచ్చింది. ఎక్స్ లో సమంతకు కోటికి పైగా ఫాలోయర్లు ఉన్నారు. సమంత నిర్మాతగా కూడా మారిన సంగతి తెలిసిందే. ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పేరుతో ఆమె సొంత ప్రొడక్షన్ హౌస్ ఏర్పాటు చేసుకుంది. తన సొంత నిర్మాణ సంస్థ ద్వారా ఆమె తొలి సినిమా 'శుభం'ను నిర్మించింది. 'శుభం' సినిమాను ప్రవీణ్ కంద్రేగుల దర్శకత్వంలో సమంత నిర్మించింది. ఈ సినిమాకు చెందిన ఫస్ట్ లుక్ ను ఎక్స్ లో సమంత పోస్ట్ చేసింది. హర్రర్ కామెడీ మూవీగా ఈ సినిమా రాబోతోంది. సమంత మళ్లీ ఎక్స్ లోకి రీఎంట్రీ ఇవ్వడంపై ఆమె అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332